
సోమవారం 4 డిసెంబర్ 2023 https://www.telugudesam.org




# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

మన ప్రభుత్వం వస్తే రాష్ట్ర రాజధానిపై నెలకొన్న సందిగ్ధతను తొలగించి దేశంలోని మహానగరాల జాబితాల్లోకి రాజధానిని తీసుకెళతాం. నిలిచిపోయిన రాజధాని పనులను శరవేగంగా ముందుకు తీసుకెళతాం. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి సంపద సృష్టిస్తాం. రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం.
– నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**యువగళం**
**చైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం:
**2974** కి.మీ.

3-12-2023
నడిచిన దూరం:
**9.6** కి.మీ.

# తెలంగాణలో కాంగ్రెస్ జోరు..

## ప్రభుత్వ ఏర్పాటుకు వడివడిగా అడుగులు.. నేడే ప్రమాణ స్వీకారం

- గవర్నర్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు
- ఈ ఉదయం సీఎల్పీ భేటీ
- ప్రమాణ స్వీకారానికి హాజరుకానున్న సోనియా, రాహుల్, ప్రియాంక
- మంత్రివర్గ విస్తరణ ఈనెల 9న
- కేసీఆర్, రేవంత్ రెడ్డి ఒక్కోస్థానంలో ఓటమి
- వెంటనే కేసీఆర్ రాజీనామా
- పరాజయం పాలైన ఆరుగురు మంత్రులు
- రెండుచోట్ల ఓడిన ఈటెల రాజేందర్
- కాంగ్రెస్‌కు 64 సీట్లు, భారాస 39, బీజేపీ 8, ఎంఐఎం 7, సీపీఐకి 1

2

తెలంగాణ

| పార్టీ | లీడ్ | గెలుపు |
|---|---|---|
| బీజేపీ | 0 | 8 |
| కాంగ్రెస్ | 0 | 64 |
| బీఆర్ఎస్ | 0 | 39 |
| ఎఐఎంఐఎం | 0 | 7 |
| ఇతరులు | 0 | 1 |



## ప్రజాస్వామ్యంలో అహంకారానికి తావు లేదు



### విర్రవీగిన వారికి శిక్ష తప్పదు: చంద్రబాబు

### సింహాచలం అప్పన్నను దర్శించుకున్న టీడీపీ అధినేత

సింహాచలం: రాష్ట్రంలో ధర్మం లేకుండా పోయిందని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ధర్మ పరిరక్షణకు తాను పోరాటం చేస్తానని.. దేవుడి అనుగ్రహం కోరుతున్నానని అన్నారు. సతీమణి భువనేశ్వరితో కలిసి చంద్రబాబు నాయుడు ఆదివారం సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తిరుపతి ఏడుకొండల స్వామి, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనం అనంతరం తాను ఇక్కడికి వచ్చానని చెప్పారు. ధర్మ పరిరక్షణ జరగాలని తాను దేవుడ్ని ప్రార్థించానని చెప్పారు.

- మిగతా 2లో..

బిజెపి-3, కాంగ్రెస్-1

## ఉత్తర భారతంలో బిజెపి, మోదీ హవా

కాంగ్రెస్ నుంచి రాజస్తాన్, చత్తీస్‌ఘడ్‌ల కైవసం
2018 ఎన్నికల పూర్వస్థితిని తిరిగి రాసిన బిజెపి
భారాస నుంచి తెలంగాణను చేజిక్కించుకున్న కాంగ్రెస్

6



### తెలంగాణ ఎన్నికలపై వ్యాఖ్యలు చేయొద్దు

తెలంగాణ ఎన్నికల ఫలితం అక్కడి ప్రజల నిర్ణయమన్న చంద్రబాబు, లోకేశ్

ప్రజల నిర్ణయాన్ని గౌరవిద్దామని శ్రేణులకు పిలుపు

పార్టీలను పలుచన చేసే దిశగా వ్యాఖ్యలు చేయొద్దని స్పష్టీకరణ

2



### వైసీపీ అహంకార ప్రభుత్వం పోయి...

# దళితుల ఆత్మగౌరవం గెలవాలి!

- జగన్ ప్రభుత్వం రద్దుచేసిన 27 ఎస్సీ సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తాం
- ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దళితుల సంక్షేమం కోసమే ఖర్చుచేస్తాం
- సైకో సీఎం పాలనలో దళితులపై పెరిగిన దాడులు, ప్రశ్నించే గళాలపై ఉక్కుపాదం
- జనసేన - టీడీపీ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని పకడ్బందీగా అమలుచేస్తాం
- అధికారంలోకి వచ్చాక డ్రైవర్ సుబ్రహ్మణ్యం కేసును సీబీఐకి అప్పగిస్తాం
- దళిత గళం ముఖాముఖి సమావేశంలో యువనేత నారా లోకేష్

4,5

# తెలంగాణ ఎన్నికలపై వ్యాఖ్యలు చేయొద్దు

**తెలంగాణ ఎన్నికల ఫలితం అక్కడి ప్రజల నిర్ణయమన్న చంద్రబాబు, లోకేశ్**

**ప్రజల నిర్ణయాన్ని గౌరవిద్దామని శ్రేణులకు పిలుపు**

**పార్టీలను పలుచన చేసే దిశగా వ్యాఖ్యలు చేయొద్దని స్పష్టీకరణ**

అమరావతి: తెలంగాణ ఎన్నికల ఫలితాలపై తెలుగుదేశం పార్టీ నాయకత్వం స్పందించింది. టీడీపీ అభిమానులు, నేతలు, కార్యకర్తలకు పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సందేశం వెలువరించారు. తెలంగాణ ఎన్నికల ఫలితం ఏదైనా అది తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ ప్రజల నిర్ణయం. దానిని అన్ని పార్టీల వలే మనం కూడా శిరోధార్యంగా భావించాలి. ఫలితాలను చూసి మీ మీ వ్యక్తిగత అభిప్రాయాల మేరకు గెలిచిన వ్యక్తులకు లేదా పార్టీలకు హుందాగా అభినందనలు తెలియజేయండి కానీ ఓడిపోయిన వ్యక్తులను, పార్టీలను పలుచన చేసే విధంగా వ్యాఖ్యలు చేయవద్దని ఆదేశించారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు అనేవి సహజం. 40 సంవత్సరాలకు పైగా ఎన్నికల్లో పాల్గొని అధికార పక్షం పాత్ర అయినా, ప్రతిపక్షం పాత్ర అయినా పార్టీ పరంగా కానీ, నాయకులు, కార్యకర్తల పరంగా కానీ మనం మన పాత్రను ఎంతో హుందాగా నిర్వహించాం. తెలంగాణ ప్రజల అభిప్రాయాన్ని గౌరవిద్దాం. ఏపీలో మనం ఎదుర్కోబోయే ఎన్నికలపై దృష్టి పెడదామని స్పష్టం చేశారు.

## సత్తా చాటిన కాంగ్రెస్ సీనియర్లు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ సీనియర్ నేతలు సత్తా చాటారు. వారితో పాటు ఖమ్మం, నల్గొండ జిల్లాలో పార్టీ ఘన విజయం సాధించేలా కృషి చేశారు. ఖమ్మం జిల్లా మధిర నుంచి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, నల్గొండ నుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, హుజూర్‌నగర్ నుంచి పీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమకుమార్ రెడ్డి, నాగార్జున సాగర్ నుంచి మాజీ మంత్రి జానారెడ్డి కుమారుడు జైవీర్ రెడ్డి, కోదాడ నుంచి ఉత్తమ్ పద్మావతి, మునుగోడులో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు.

**తెలంగాణలో ప్రజాస్వామ్యం గెలిచింది: ఉత్తమ్**

సూర్యాపేటలోని కౌంటింగ్ కేంద్రం వద్ద మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. అత్యధిక మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్యం గెలిచింది.. తెలంగాణలో భారాసకు ఇదే చివరి రోజని వ్యాఖ్యానించారు. ఏఐసీసీ నిర్ణయం మేరకు సీఎం అభ్యర్థిని ప్రకటిస్తారని వెల్లడించారు.

**ఈ విజయం సంతృప్తి నిచ్చింది: భట్టి విక్రమార్క**

మధిరలో ఘన విజయం సాధించిన భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలు మంచి తీర్పు ఇచ్చారు. ఈ విజయం చాలా సంతృప్తి నిచ్చింది. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టినందుకు కృతజ్ఞతలు. ఆరు గ్యారంటీలు, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం. నీళ్లు, నిధులు, నియమకాల కోసం పోరాడిన తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే విధంగా పనిచేస్తాం. అత్యధిక మెజార్టీతో గెలిపించిన మదిర నియోజకవర్గ ప్రజలకు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు.

**ఈ విజయం సోనియాగాంధీకి బర్త్‌డే గిఫ్ట్‌గా ఇస్తున్నాం: కోమటిరెడ్డి**

సీఎం అభ్యర్థిపై ఎమ్మెల్యేలంతా కలిసి నిర్ణయం తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ విజయాన్ని సోనియాగాంధీకి బర్త్‌డే గిఫ్ట్ గా ఇస్తున్నామని అన్నారు. తాను సీఎం రేసులో ఉన్నానా? లేదా? అన్నది అప్రస్తుతమని వ్యాఖ్యానించారు. పీసీసీ అధ్యక్షుడు కాబట్టే రేవంత్‌రెడ్డిని డీజీపీ కలిశారని అన్నారు. సూర్యాపేటలో బీఆర్ఎస్ అభ్యర్థి జగదీశ్వర్ రెడ్డి డబ్బుతో గెలిచారు. మా మెజార్టీలు చూస్తే అర్థమవుతుంది.. నల్గొండ జిల్లాలో 12 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలిచినట్టే లెక్క అని వ్యాఖ్యానించారు. తన విజయం కోసం 24 గంటలూ కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు కోమటిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

**డిసెంబరు 3 తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుంది: రాజగోపాల్ రెడ్డి**

డిసెంబరు 3న తెలంగాణ ప్రజల నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుంది. భారాస హయాంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయింది. ఆత్మగౌరవం కోసం పోరాటం చేసిన తెలంగాణాలో ఒక కుటుంబం దోచుకుంది. అందుకే భారాసకు ప్రజలు చరమ గీతం పాడారు. నా ఆశయం, లక్ష్యం నెరవేరినందుకు సంతోషంగా ఉన్నా. సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు గిఫ్ట్ ఇచ్చినందుకు సంతోషం" అని రాజగోపాల్రెడ్డి అన్నారు.

# ప్రజాస్వామ్యంలో అహంకారానికి తావు లేదు

**విర్రవీగిన వారికి శిక్ష తప్పదు: చంద్రబాబు**



(మొదటి పేజి తరువాయి)

హిరణ్యకశపుడు అహంకారంతో విర్రవీగితే...మహా విష్ణువు నరసింహస్వామి రూపంలో వచ్చి ఆ రాక్షసుడిని శిక్షించారన్నారు. నేడు రాష్ట్రంలో కూడా అలాంటి పరిస్థితే ఉందని...రాష్ట్రాన్ని దుష్టుల నుంచి కాపాడమని ప్రార్థించానన్నారు. విశాఖ వచ్చినప్పుడు..ప్రజలు, పార్టీ నేతలు, కార్యకర్తలు ఇచ్చిన అపూర్వ స్వాగతం మర్చిపోలేనన్నారు. కష్ట సమయంలో అనేక దేశాలలో ఉన్న తెలుగు ప్రజలు, రెండు తెలుగు రాష్ట్ర ప్రజలు మద్దతుగా నిలిచారని.. వారి రుణం తీర్చుకోలేనన్నారు. ఏ రాజకీయ నాయకుడికీ దక్కని ఆదరణ, మద్దతు తనకు ప్రజల్లో దక్కిందన్నారు. తన కోసం ప్రజలు పెద్ద ఎత్తున పూజలు చేశారని.....సంఘీభావం తెలిపారన్నారు. తనకు బాధ్యత మరింత పెరిగిందని...ప్రజలకు సేవచేసే శక్తిని ఇవ్వమని స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సింహాచలం దేవస్థానానికి భూములు ఇచ్చిన ఆశోక్ గజపతి రాజు కుటుంబాన్ని కూడా ఇబ్బందులు పెట్టారని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ధర్మాన్ని పూర్తిగా నాశనం చేశారన్నారు. ఒక ట్రస్ట్ ద్వారా సమాజానికి సేవ చేస్తున్న వారిపైనా దౌర్జన్యం చేశారన్నారు. ధర్మం ఎక్కడ ఉందని ప్రశ్నించారు. దుష్టశక్తిపై పోరాటం చేసే శక్తిని ఇవ్వమని తాను దేవుడుని ప్రార్థించినట్లు చెప్పారు. అందరూ చేతులు కలిపి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని అన్నారు. తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో సింహాచలం పంచగ్రామాల సమస్య పరిష్కారానికి ఉత్తర్వులు ఇచ్చినా, ఇప్పటికీ ఈ ప్రభుత్వం సమస్యను పరిష్కరించలేదని అన్నారు. తిరిగి టీడీపీ అధికారంలోకి వస్తే పంచ గ్రామాల సమస్యను తప్పకుండా పరిష్కరిస్తాం అన్నారు. అంతకుముందు విశాఖ ఎయిర్ పోర్టులో చంద్రబాబు నాయుడుకు పార్టీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

# తెలంగాణలో కాంగ్రెస్ జోరు..

**ప్రభుత్వ ఏర్పాటుకు వడివడిగా అడుగులు - నేడే ప్రమాణ స్వీకారం - గవర్నర్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు**

పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టనుంది. అధికార భారత రాష్ట్ర సమితి(భారాస)తో జరిగిన హోరాహోరీ పోరాటంలో పైచేయి సాధించిన కాంగ్రెస్, ప్రభుత్వం ఏర్పాటుకు ఒడివడిగా అడుగులు వేసింది. నిన్న జరిగిన ఓట్ల లెక్కింపులో స్పష్టమైన ఆధిక్యత పొందిన కాంగ్రెస్ నాయకులు నిన్న రాత్రి గవర్నర్ తమిళసై ని కలిసి తమ పార్టీ విజయాన్ని గురించి వివరించి ప్రభుత్వ ఏర్పాటు గురించి చర్చించారు. రేవంత్ రెడ్డి, కర్నాటక ఉప ముఖ్యమంత్రి డి కె శివకుమార్, ఇతర నాయకులు గవర్నర్ ను కలిశారు. ఈ ఉదయం కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ(సీఎల్పీ) సమావేశాన్ని ఏర్పాటు చేసి పార్టీ శాసనసభాపక్ష నాయకుడిని ఎన్నుకుంటామని ముఖ్యమంత్రిగా ఆయన ఈ రోజే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి.

తెలంగాణ ఏర్పడటానికి కాంగ్రెస్ ప్రధాన కారణమైనా తెరాసా అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పోరాటంతోనే కొత్త రాష్ట్రం ఊపిరి పోసుకుందన్న భావన ప్రజల్లో ఏర్పడటంతో 2014, 2018ల్లో జరిగిన ఎన్నికల్లో గెలిచి పదేళ్ల పాటు రాష్ట్రానికి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారు. పార్టీ పేరును భారాసగా మార్చి మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలన్న కేసీఆర్ ఆశలకు గండికొడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. నిన్న జరిగిన ఓట్ల లెక్కింపులో మొదటి నుంచి ముందంజలోనే ఉంటూ కాంగ్రెస్ 64 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్‌తో పొత్తులో భాగంగా సీపీఐ మరొక సీటు సాధించింది. ఏదిఏమైనా భారాసనే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వెల్లడయ్యాక కూడా చెప్పిన కేసీఆర్ మాట నిలబడలేదు.

ఆరు నెలల క్రితం కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ ఆ ఉత్సాహంతో తెలంగాణలో వ్యూహాత్మకంగా వ్యవహరించి రేవంత్ రెడ్డి సారథ్యంలో విజయం సాధించింది.

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డితో పాటు పలువురు పార్టీ అగ్రనాయకులు శాసనసభ ఎన్నికల్లో గెలుపొందారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, గడ్డం వినోద్ గెలుపు మార్గంలో నడిచారు. రేవంత్ రెడ్డి కొడంగల్‌లో గెలిచి కామారెడ్డిలో పరాజయం చెందగా మైనంపల్లి హనుమంతరావు, టి.జగ్గారెడ్డి, షబ్బీర్ అలీ ఓటమి పాలయ్యారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్‌లో గెలిచి కామారెడ్డిలో ఓటమిపాలు కాగా మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులు గెలుపొందారు. శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మరోసారి గెలిచారు. ఆరుగురు మంత్రులు... యర్రబెల్లి దయాకర్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, నిరంజన్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, శ్రీనివాస్ గౌడ్ ఓటమిని ఎదుర్కొన్నారు. పెల్లుబికిన ప్రజా వ్యతిరేకతతో అధికార పార్టీ అగ్రనాయకులు బాజిరెడ్డి గోవర్ధన్, సోయం బాబురావు, జోగు రామన్న, కోనేరు కోనప్ప, బాల్క సుమన్, విటల్ రెడ్డి, దుర్గం చెన్నయ్యలు ఓటమిపాలయ్యారు.

భాజపా అగ్రనేత, ప్రస్తుత ఎంఎల్ఏ ఈటెల రాజేందర్ పోటీ చేసిన రెండు చోట్ల, మరో శాసనసభ్యుడు రఘునందనరావు ఓటమిపాలయ్యాడు.

**జిల్లాల వారీగా ఆధిపత్యం**

కరీంనగర్, వరంగల్, నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తి ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఈ జిల్లాల్లో బీజేపీ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. ఆదిలాబాద్, నిజామాబాద్, ఉమ్మడి హైదరాబాద్ జిల్లాల్లో భారతీయ జనతా పార్టీ గణనీయంగా ఓట్లు పొందింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించగా నగర ప్రాంతాల్లో బీజేపీ ప్రభావంతో అధికార బీఆర్ఎస్ లాభించింది.

తగినన్ని సీట్లు సాధించి కింగ్ మేకర్‌గా వ్యవహరించాలనుకున్న భాజాపా ఎనిమిది సీట్లకే పరిమితం కాగా, ఎంఐఎం పాతబస్తీలో సాంప్రదాయంగా గెలుచుకునే ఏడు సీట్లను నిలుపుకుంది.

**ప్రగతి భవన్ ఇక ప్రజాభవన్ : రేవంత్ రెడ్డి**

ఫలితాల అనంతరం ప్రజలిచ్చిన మద్దతుతో ప్రగతి భవన్‌ను ప్రజాభవన్‌గా మారుస్తామని ముఖ్యమంత్రి కానున్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తాను, భట్టి విక్రమార్క కలిసి పార్టీని ముందుకు నడిపించామని, సీనియర్ నాయకులందరీ సహకారంతో కాంగ్రెస్ విజయం సాధించిందని, ఈ విజయాన్ని తెలంగాణ అమరవీరులకు అంకితం చేస్తున్నామని ఆయన అన్నారు. విపక్షాలు సహకరించాలని ఆయన కోరారు. సామాన్యుల కోసం 24 గంటలపాటు గేట్లు తెరిచే ఉంటాయని రేవంత్ రెడ్డి తెలిపారు. సీపీఐ, సీపీఎం, టీజేఎస్‌లతో కలిసి ముందుకు వెళతామని అన్నారు.

**ఓటమిపై సమీక్షించుకుంటాం : కేటీఆర్**

ఆశించని ఫలితాలు రానందుకు పార్టీ శ్రేణులు కుంగిపోవద్దని, ప్రతిపక్షపాత్ర ఇచ్చిన ప్రజాతీర్పును శిరసా వహిస్తామని మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ ఓటమి ఒక్క స్పీడ్ బ్రేకర్? మాత్రమేనని, కాంగ్రెస్ ఇచ్చిన హామీల విషయంలో ప్రజాపక్షనా ఉంటామని ఆయన అన్నారు.

## 39.4 శాతం ఓట్లతో అధికారంలోకి కాంగ్రెస్

**బిఆర్ఎస్‌కు 37.35 శాతం**

హైదరాబాద్,చైతన్యరథం: తెలంగాణ శాసనసభకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 39.4 శాతం ఓటింగ్‌ను సాధించి అధికారాన్ని కైవసం చేసుకుంది. మొత్తం 119 ఓట్లలో 64 సీట్లను గెల్చుకుంది. అదే అధికార బిఆర్ఎస్ పార్టీకి రెండు శాతం తక్కువగా 37.35 శాతం ఓట్లు లభించాయి. ఇక ఎనిమిది సీట్లు గెల్చుకున్న బిజెపికి 13.9 శాతం ఓట్లు లభించాయి. బిఎస్‌సికి 1.37 శాతం ఓట్లు రాగా, సిపిఐకి 0.34 శాతం ఓట్లు లభించాయి. కాగా నోటాకు 0.73 శాతం ఓట్లు లభించాయి. గత ఎన్నికల్లో అధికార బిఆర్ఎస్ పార్టీకి 46.87 శాతం ఓట్లు రాగా ఈ ఎన్నికల్లో అది 8 శాతం తగ్గిపోయింది. కాగా కాంగ్రెస్‌కు గత ఎన్నికల్లో 28.43 శాతం ఓట్లు రాగా ఈసారి ఎన్నికల్లో 11 శాతం మేరకు పెరిగింది. బిజెపికి గత ఎన్నికల్లో 6.98 శాతం ఓట్లు రాగా ఈసారి ఎన్నికల్లో రెట్టింపు ఓట్లు వచ్చాయి.

## తెలంగాణలో ప్రముఖుల మెజార్టీలు

| | | |
|---|---|---|
| రేవంత్‌రెడ్డి | కొడంగల్ | 32,532 |
| కేసిఆర్ | గజ్వేల్ | 45,031 |
| భట్టి విక్రమార్క | మధిర | 35,452 |
| ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి | హుజూర్‌నగర్ | 44,888 |
| కొమటిరెడ్డి వెంకటరెడ్డి | నల్గొండ | 54,332 |
| కేటీఆర్ | సిరిసిల్ల | 29,687 |
| హరీష్‌రావు | సిద్దిపేట | 82,308 |
| కె.వెంకట రమణారెడ్డి | కామారెడ్డి | 6,741 |

మార్పు కోసం యువగళం

చైతన్యరథం

# యువగళం-జనవాణి

# 216వ రోజు




## 3-12-2023

**పొన్నాడ శీలంవారిపాకలు, పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం, కాకినాడ జిల్లా.**

**దళితబిడ్డ సుబ్రహ్మణ్యం హంతకుడ్ని వెంటేసుకుని తిరగడానికి సిగ్గులేదా జగన్ రెడ్డీ?!**

ఈరోజు యండవల్లి జంక్షన్ క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభించి, ఉప్పాడ కొత్తపల్లి మీదుగా పొన్నాడ చేరుకున్నాను. పొన్నాడ శీలంవారిపాకలు వద్ద దళిత గళం పేరిట నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి భారీఎత్తున దళిత సోదరులు హాజరై... గత నాలుగున్నరేళ్ల సైకో పాలనలో తాము ఎదుర్కొంటున్న వేధింపులు, సమస్యలను తెలియజేశారు. రాజోలుకు చెందిన తాడి సత్యనారాయణ మాట్లాడుతూ... దళితులుగా మేం అనాదిగా ఎదుర్కొంటున్న వివక్ష, దాడులకు ఎదుర్కోవడానికి ఎస్సీ ఎట్రాసిటీ చట్టం అమల్లోకి వచ్చింది. అయితే ఇదివరకెన్నడూ లేనివిధంగా ఆ చట్టంతోనే మమ్మల్ని జగన్ సర్కారు జైలులో పెడుతోంది. అమరావతిలో తమ హక్కుల కోసం పోరాడిన దళితులకు సంకెళ్లు వేసి ఆర్టీసి బస్సులో తీసుకెళ్లారు, సైకో జగన్ పాలనలో ఉప ముఖ్యమంత్రిని వేదికపై నిలబెట్టారు, ఎస్సీ ఎట్రాసిటీ చట్టంతో మాకు రక్షణ కల్పించాలని కోరాడు. కాకినాడలో ఎమ్మెల్సీ అనంతబాబు కిరాతకంగా హత్యచేసి డోర్ డెలివరీ చేసిన డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు ఉబికి వస్తున్న కన్నీళ్లతో తమ ఇబ్బందులను చెబుతూ... కుటుంబానికి జీవనాధారమైన మా బిడ్డను అన్యాయంగా పొట్టనబెట్టుకున్నారు. హత్యచేసిన వాడు కాలర్ ఎగరేసుకొని తిరుగుతున్నాడు. అయితే దేవుడు అనే వాడు ఒకడుంటాడు, తప్పుచేసిన వాడిని తప్పకుండా శిక్షిస్తాడు. సుబ్రహ్మణ్యం హత్య తర్వాత మమ్మల్ని బెదిరించి లొంగదీసుకోవాలనుకున్నారు, మేం వెనక్కి తగ్గలేదు. మాకు న్యాయం చేస్తామని చంద్రబాబుగారు హామీ ఇచ్చారు, సిబిఐ విచారణ జరిపిస్తామని చెప్పారు. ఆ ధైర్యంతోనే బతుకుతున్నామని కన్నీరుమున్నీరయ్యారు. చెట్టంత కొడుకును పోగొట్టుకొని కడుపుకోతతో బతుకుబండి లాగిస్తున్నసుబ్రహ్మణ్యం తల్లిదండ్రుల కష్టాలు విన్నాక నా కళ్లు చెమర్చాయి. ముఖ్యమంత్రి జగన్ సిగ్గూ,లజ్జా వదిలేసి సుబ్రహ్మణ్యంను దారుణంగా హత్యచేసిన ఎమ్మెల్సీ అనంతబాబును వెంటేసుకుని తిరుగుతున్నాడు. మరో 3నెలల్లో రాబోయే టిడిపి-జనసేన ప్రభుత్వం సుబ్రహ్మణ్యం హత్యకేసును సిబిఐకి అప్పగించి వారి తల్లిదండ్రులకు న్యాయం చేస్తుంది.

కావలికి చెందిన పైడి హర్ష తమ ఆవేదనను చెబుతూ... పంచాయితీ ఎన్నికల్లో మా అమ్మను సర్పంచ్ గా నిలబెట్టానని నాపై వైసిపి ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి కక్షగట్టాడు. మేము లొంగకపోయే సరికి నాపై రౌడీషీట్ తెరిచారు. నా లారీలు తిరగనీయకుండా చేశారు, కిస్తీలు చెల్లించలేక నా కుమార్తె పుట్టినరోజుకు నేను కానుకగా ఇచ్చిన గొలుసును తాకట్టు పెట్టాను. ఆ తర్వాత జీవితాన్ని ఎలా ముందుకు సాగించాలో తెలియక తీవ్ర మనోవేదనతో ఎమ్మెల్యే ఇంటికెళ్లి పురుగుమందు తాగి, సోషల్ మీడియాలో సెల్ఫీ వీడియో పెట్టాను. నన్ను వేధించిన ఎమ్మెల్యేపై కేసు పెట్టకుండా, నాపై ఆత్మహత్యా యత్నం కేసు నమోదు చేసి ఇబ్బంది పెడుతున్నారు. నేను ఆత్మహత్యాయత్నం చేసిన సమయంలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు స్థానిక నేతల ద్వారా నన్ను చెన్నయ్ అపోలో హాస్పటల్ కు తరలించి సుమారు రూ.30లక్షలతో వైద్యం చేయించి నన్ను బతికించారు. నా బిడ్డలిద్దరినీ దత్తత తీసుకుని చదివిస్తున్నారు. ఇప్పుడు నాకు కొండంత ధైర్యం ఉంది, ఎన్ని కేసులు పెట్టుకున్నా భయపడబోనని చెప్పారు. దళితులకు అండగా నిలచింది ఎవరో, దళితులను వెంటాడి, వేటాడి చంపుతున్నదెవరో విజ్ఞులైన దళిత సోదరులు గుర్తించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

కొవ్వూరుకు చెందిన దళిత మహిళాశక్తి నాయకురాలు చీలి విజయ మాట్లాడుతూ... మాకు జరిగిన అన్యాయంపై మాట్లాడే స్వేచ్ఛను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాకు ఇచ్చారు, మావద్ద నుంచి పన్నులు వసూలుచేస్తూ మా ఇళ్లముందు చెత్త వదిలేస్తున్నారు. జగ్గంపేట నియోజకవర్గం వేంపాడులో దళితబిడ్డలు ఆడుకునేటప్పుడు ఏడుగురు బాలలు చెత్తకుప్ప వద్ద అగ్నిప్రమాదం సంభవించి, జిజిహెచ్ లో ప్రాణాపాయస్థితిలో ఉన్నారు, వారిని వైసిపి ప్రభుత్వం కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపింది. జగన్మోహన్ రెడ్డి కుట్రకు బలిపశువుగా మారి గత ఆరేళ్లుగా జైలులో మగ్గుతున్న కోడికత్తు శ్రీను సోదరుడు తమ బాధలను చెబుతూ... కుటుంబానికి జీవనాధారమైన మా తమ్ముడ్ని అన్యాయంగా కేసులో ఇరికించారు. ఎన్ఓసి ఇవ్వాలని మేము ముఖ్యమంత్రికి అర్జీ పెట్టుకున్నా కనికరించలేదు. మేము రైలులో వెళ్తుంటే మా ఇంటి చుట్టూ పోలీసులను పెట్టి గృహనిర్బంధం చేశారు. జగన్ పై అభిమానంతో కూలీపని చేయగా వచ్చిన రూ.4వేలతో నా తమ్ముడు ఫ్లెక్సీ వేయించాడు. నా తమ్ముడు శ్రీను వైసిపి అభిమాని అయినా జగన్ కనికరించలేదని వాపోయాడు. దళిత గళంలో జగన్మోహన్ రెడ్డి రాక్షసపాలనలో దళితులు ఎంతలా ఇబ్బంది పడుతున్నారో కళ్లారా చూశాను. మరో 3నెలల్లో రాబోయే టిడిపి - జనసేన ప్రభుత్వం దళితులకు అండగా నిలుస్తుందని నేను మాట ఇస్తున్నాను.

Yours
Nara Lokesh

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

| ఇప్పటి వరకు నడిచిన దూరం: | శనివారం నడిచిన దూరం: | 217వ రోజు (4-12-2023) |
|---|---|---|
| 2974 కి.మీ. | 9.6 కి.మీ. | పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం |

**ఉదయం**

**8.00** - శీలంవారిపాకలు జంక్షన్ నుంచి పాదయాత్ర ప్రారంభం.

**9.30** - కోనపాపపేటలో మత్స్యకారులతో సమావేశం.

**11.00** - శ్రీరాంపురంలో ఎస్సీలతో సమావేశం.

**11.05** - పాదయాత్ర తుని అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశం.

**12.05** - జిఎంఆర్ హాస్పటల్ వద్ద భోజన విరామం.

**3.00** - కాకినాడ సెజ్ బాధిత రైతులతో ముఖాముఖి సమావేశం.

**సాయంత్రం**

**4.00** - జిఎంఆర్ హాస్పటల్ వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభం.

**4.30** - బుచ్చయ్యపేట సెంటర్ లో గ్రామస్తులతో సమావేశం.

**6.00** - వాకదారిపేట సెంటర్ లో మాటామంతీ.

**6.45** - పెరుమాళ్లపురం దివీస్ ఫ్యాక్టరీ వద్ద స్థానికులతో సమావేశం.

**7.00** - ఒంటిమామిడి కొత్తపాకల వద్ద ఆక్వా రైతులతో సమావేశం.

**7.45** - ఒంటిమామిడి వద్ద విడిది కేంద్రంలో బస.

# కాకినాడ నియోజకవర్గం నుంచి 300 కుటుంబాలు చేరిక



కాకినాడ సిటీ నియోజకవర్గానికి చెందిన కీలకమైన వైసీపీ నాయకులు 300మంది టీడీపీలో చేరారు. కాకినాడ సిటీకి చెందిన సానా సతీష్ నేతృత్వంలో వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. వీరికి టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ముఖ్య నాయకుల్లో పెనుపోతు తాతారావు, కామాడి సీతదశరథ, నాటి ధర్మారావు, చెక్కా లక్ష్మణ్, పినపోతు కనకరాజు, వాడ్రేవు సుబ్రహ్మణ్యం, మల్లాడి తాతారావు, కామాడి మాతరాజు, మచ్చా లక్ష్మి, సంగాని బ్రహ్మయ్య, పెమ్మడి సూర్యావతి, సందక వరలక్ష్మి, ఓలేటి జయలక్ష్మి, రాయుడు దుర్గ, జి సత్యారత్నం, బందన రాజు, కాటాడి రామకృష్ణ, ఎస్ దుర్గబాబు, పి హనుమాన్, ఎస్.ఎన్.రాజు, పి రాజేష్, జి పెదరాజు, పాలెపు సూరిబాబు, కె శ్రీను, శాంతి, బి.నాగరాజు, జోగినాయుడు, ప్రకాష్, శ్రీరామరాజు, వి వెంకటరమణ, తదితరులు ఉన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు.

# యువగళంతో మళ్లీ వైసిపిలో మొదలైన ప్రకంపనలు

### యువనేత లోకేష్ సమక్షంలో భారీగా టీడీపీలోకి చేరికలు

### టీడీపీలో చేరిన మంగళగిరి, కాకినాడ, రంపచోడవరం నాయకులు

పిఠాపురం: టిడిపి యువనేత నారా లోకేష్ లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా మళ్లీ చేరికల పర్వం ఆరంభమైంది. యువగళం పాదయాత్ర ప్రారంభమైన వారంరోజులకే వైసిపిలో ప్రకంపనలు మొదలయ్యాయి. పిఠాపురం నియోజకవర్గం పొన్నాడ శీలంవారిపాకల క్యాంప్ సైట్ లో మంగళగిరి, కాకినాడ, రంపచోడవరం నియోజకర్గాలకు చెందిన 500కు పైగా కుటుంబాలు వైసిపి నుంచి టిడిపిలో చేరారు. మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి పట్టణ పార్టీ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, నియోజకవర్గ పరిశీలకులు ఎం.వీ.వీ.సత్యనారాయణ నేతృత్వంలో వైసీపీ నేతలు టీడీపీలో చేరారు. వీరికి పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... మంగళగిరి నియోజకవర్గంలో టీడీపీ జెండాను ఎగరేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. 2024లో టీడీపీ-జనసేన ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చేందుకు అందరూ కలసి పనిచేయాలని కోరారు. పార్టీలో చేరిన వైసీపీ ముఖ్య నాయకుల్లో కేళి వెంకటేశ్వరరావు, సిద్దిల కిరణ్, ఇసుకపల్లి రవి, సిద్దిల నోవాహు, అచ్చియ్య, గొల్లపూడి రాజారత్నం, గుంజు సుబ్బారావు, కాకాణి శివయ్య, కాకాణి సునీల్, బుజ్జిబాబు, సూర్యకిరణ్, దొర్ల వసంత్, కేళి కరుణాకర్, షేక్ కరీముల్లా, సిద్దుల ప్రేమ్ కుమార్, గుడిమె జాన్ బాబు, గుడిమె సందీప్, ముట్లూరి అజయ్ కుమార్, పృధ్వీ, మాగం కమల్, కరగాని కిరణ్, కరగాని సురేష్, కాకాని రమేష్, కేశనపల్లి సుగుణరావు, తదితరులు ఉన్నారు. పార్టీలో చేరిన వారిని లోకేష్ అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.



# రంపచోడవరం నుంచి 200 కుటుంబాల చేరిక

రంపచోడవరం నియోజకవర్గానికి చెందిన ముఖ్యమైన వైసీపీ నాయకులు, వైసిపి కార్యకర్తలు టీడీపీలో చేరారు. అరకు పార్లమెంటు ఉపాధ్యక్షులు సంగం శ్రీకాంత్ ఆధ్వర్యంలో 200మంది రంపచోడవరం నియోజకవర్గానికి చెందిన సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పీటీసీలు, ఆదివాసీ జేఏసీ నాయకులు టీడీపీలో చేరారు. వీరిని నారా లోకేష్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సైకో పాలనతో విసిగిపోయిన వైసీపీ కీలక నాయకులే టీడీపీలోకి రావడం శుభపరిణామం అన్నారు. పార్టీలో చేరిన ముఖ్య నాయకుల్లో గణజాల తాతారావు, కోసూరి బుజ్జి చిన్నాలమ్మ, తమదాల సత్యనారాయణ, చొలుమర్తి నాగేశ్వరరావు, బొడ్డు రాంబాబు, వసంశెట్టి గంగాధర్, తమదాల సరస్వతి, కోపూరి రత్నం, పురంశెట్టి సత్యనారాయణమూర్తి, గణజాల మల్లిఖార్జున, తోట వీరబాబు, కంటపురెడ్డి వీరబాబు, మాడెం చిట్టిబాబు, విల్లా సత్యరాజు, బురుజు ప్రతాప్, గజ్జి రమణ, సున్నం వెంకటరమణ, తెల్లం నవీన్ బాబు, సొంది రామయ్య, పిడియం సావిత్రి, సరియం శ్రీను, పునేం చంద్రమ్మ తదితరులు ఉన్నారు.



చైతన్యరథం

## వైసీపీ అహంకార ప్రభుత్వం పోయి...

# దళితుల ఆత్మగౌరవం గెలవాలి!

- జగన్ ప్రభుత్వం రద్దుచేసిన 27 ఎస్సీ సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తాం
- ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దళితుల సంక్షేమం కోసమే ఖర్చుచేస్తాం
- సైకో సీఎం పాలనలో దళితులపై పెరిగిన దాడులు, ప్రశ్నించే గళాలపై ఉక్కుపాదం
- జనసేన - టీడీపీ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని పకడ్బందీగా అమలుచేస్తాం
- అధికారంలోకి వచ్చాక డ్రైవర్ సుబ్రహ్మణ్యం కేసును సీబీఐకి అప్పగిస్తాం
- దళిత గళం ముఖాముఖి సమావేశంలో యువనేత నారా లోకేష్



పిఠాపురం: వైసీపీ అహంకార ప్రభుత్వం పోయి...దళితుల ఆత్మగౌరవం గెలవాలన్నదే మా లక్ష్యం, మరో 3 నెలల్లో రాబోయే టిడిపి-జనసేన ప్రభుత్వం ఆ లక్ష్యాన్ని చేరుకుంటుందని టిడిపి యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లి మండలం పొన్నాడ శీలంవారిపాకలు గ్రామంలో ఆదావారం నిర్వహించిన దళిత గళం కార్యక్రమంలో లోకేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దళిత నాయకుడు మహాసేన రాజేష్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కార్యక్రమంలో లోకేష్ మాట్లాడుతూ... దళిత సోదరుల సమస్యలను నేరుగా తెలుసుకొని, టిడిపి-జనసేన ప్రభుత్వం వచ్చాక ఎలాంటి పథకాలు అమలుచేస్తామో చెప్పడానికే ఈ కార్యక్రమం ఏర్పాటుచేశామన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో జగన్ ప్రభుత్వం ఆపేసిన 27 ఎస్సీ సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తాం, విదేశీశిద్య, బెస్ట్ ఎవైలబుల్ స్కూల్స్, పిజి ఫీజు రీఎంబర్స్ మెంట్ కార్యక్రమాలతోపాటు ఎస్సీ విద్యార్థులకోసం డిగ్రీ గురుకుల పాఠశాలలు ఏర్పాటుచేస్తాం. ఎటువంటి మళ్లింపులు లేకుండా చట్టప్రకారం సబ్ ప్లాన్ నిధులను ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికే ఖర్చుచేస్తామన్నారు.

సామాజిక న్యాయం టిడిపితోనే సాధ్యం, నిరుపేద కుటుంబంలో పుట్టిన బాలయోగిని లోక్ సభ స్పీకర్ ను చేసింది తెలుగుదేశం, ఎపి అసెంబ్లీలో ప్రతిభాభారతికి తొలి దళిత మహిళా స్పీకర్ గా అవకాశం కల్పించింది టిడిపి. గత టిడిపి ప్రభుత్వంలో దళితుల సంక్షేమం కోసం రూ.40వేల కోట్లు ఖర్చుచేశాం, రూ.3వేల కోట్లతో భూమి కొనుగోలు పథకాన్ని అమలుచేస్తాం. నేను పంచాయితీరాజ్ మంత్రిగా ఉన్న సమయంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమమైనా దళితుల కాలనీల నుంచే శ్రీకారం చుట్టాం. రోడ్లు, ఎల్ ఇడి లైట్లు తదితర కార్యక్రమాలను చేపట్టాం. టిడిపి-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళిత కాలనీల్లో నివసించే వారందరికీ ఎటువంటి షరతులు లేకుండా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తామని లోకేష్ చెప్పారు.

పాలనా సౌలభ్యం కోసం రాష్ట్రానికి అమరావతి రాజధానిగా నిర్ణయించాం, అభివృద్ధి వికేంద్రీకరణ చేయాలని నిర్ణయించాం. రాజధాని ప్రాంతంలో అత్యధికంగా దళితులు ఉన్నారు, వారికోసం 5శాతం భూమిని రిజర్వ్ చేశాం, అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవడం వల్లే రాజధానిలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేయాలని నిర్ణయించాం. అది అంబేద్కర్ పై చంద్రబాబుకు ఉన్న గౌరవం. నేను సైకో జగన్ లా పరదాలు కట్టుకుని రావాల్సిన పనిలేదు, తప్పుచేయలేదు కాబట్టే దమ్ముగా ప్రజల్లో తిరుగుతున్నా. దాదాపు 3వేల కి.మీ. పాదయాత్ర చేశాను, సుదీర్ఘ పాదయాత్రలో ఒక్కరు కూడా నన్ను ప్రశ్నించలేదు, అదీ తెలుగుదేశం చిత్తశుద్ధి, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత నేను తీసుకుంటాను.

2019 ఎన్నికల్లో ఒక్క అవకాశమంటూ ముద్దులు పెట్టి సైకో ఎపి సిఎంగా గెలిచాడు. ఆ సైకో సిఎం అయినప్పటినుంచి దళితులపై దాడులు పెరిగిపోయాయి. దళితులు గొంతెత్తి మాట్లాడే పరిస్థితి లేదు. దళిత సంఘాలను కూడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడనీయడం లేదు. మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్ ను వేధించి చంపేశారు, చీరాలలో కోవిడ్ సమయంలో మాస్క్ పెట్టుకోలేదని కిరణ్ ను కొట్టి చంపారు, జిడి నెల్లూరు నియోజకవర్గంలో అనితారాణి బట్టలు మార్చుకుంటున్న సమయంలో వీడియో తీసి విడుదల చేశారు. గుంటూరు జిల్లాలో రమ్యను, సిఎం సొంత జిల్లాలో నాగమ్మను హత్యచేస్తే హంతకులపై ఎటువంటి చర్యలు లేవు. తాడిపత్రిలో వైసిపి వేధింపుల వల్ల సిఐ ఆనందరావు ఆత్మహత్య చేసుకున్నారు.

నాలుగున్నరేళ్ల వైసిపిపాలనలో 6వేలమంది దళితులపై దాడులు జరిగాయి. నందిగామలో శ్యామ్ కుమార్ పై మూత్రం పోసి అవమానించిన వారిపై చర్యలు లేవు. కాకినాడలో దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను కిరాతంగా హత్యచేసి డోర్ డెలీవరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబును ముఖ్యమంత్రి వెంటేసుకుని తిరుగుతున్నాడు. అది జగన్ కు దళితులపట్ల ఉన్న చిత్తశుద్ధి. టిడిపి- జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సుబ్రహ్మణ్యం హత్యకేసును సిబిఐకి అప్పగిస్తాం. దళితులకు టిడిపి-జనసేన ప్రభుత్వం అండగా నిలుస్తుంది. దళితుల రక్షణ కోసం ఉద్దేశించి ఎస్సీ, ఎస్టీ యాక్ట్ ను పకడ్బందీగా అమలుచేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

### దళిత గళం ముఖాముఖిలో ప్రశ్నలు

### - లోకేష్ సమాధానాలు:

**రాజేష్ :** టీడీపీ దళితులకు వ్యతిరేకం, చంద్రబాబుకు దళితులు అంటే ఇష్టం ఉండదని ప్రచారం చేస్తున్నారు. ఎస్సీలు మిమ్మల్ని ఓడించినా వారికి న్యాయం జరగాలని పోరాడుతున్నారు. ఎందుకు మీకు దళితులంటే అంత అభిమానం.?

**లోకేష్ :** టీడీపీకి ఒక బలహీనత ఉంది. చేసిన పనిని చెప్పుకోలేం. నేను ఏ అభివృద్ధి కార్యక్రమం చేసినా దళిత కాలనీల నుండే చేపట్టా. దళితుల తరపున పోరాడినందుకు టీడీపీ నేతలపై అట్రాసిటీ కేసులు పెట్టారు. ఎమ్.ఎస్.రాజు, వంగలపూడి అనితపై అట్రాసిటీ కేసులు పెట్టారు. మాజీమంత్రి జవహర్ ను పోలీస్ స్టేషన్ లో కింద కూర్చోబెట్టి అవమానించారు. ఆనాడు నేను దళిత రైతుల కోసం పోరాడితే నన్ను పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. రమ్య కుటుంబానికి న్యాయం చేయండని అడిగితే స్టేషన్ కు తీసుకెళ్లారు. దళితుల తరపున అహర్నిశలు పోరాడింది..పోరాడేది టీడీపీనే. దళితుడిపై దాడి జరిగితే స్పందించింది టీడీపీనే. నెల్లూరు జిల్లాలో ఓ దళితుడికి చెందిన చేపల చెరువును కబ్జా చేస్తే దాన్ని మళ్లీ తిరిగి ఇప్పించాం. మా బలహీనత సరిదిద్దుకోవడానికే ఈ దళిత గళం వినిపిస్తున్నాం.

**రాజేష్:** విదేశీ విద్య అనే గొప్ప పథకాన్ని చంద్రబాబు ప్రవేశపెట్టారు. దానికి ఎన్టీఆర్, చంద్రబాబు, లేదా మీ పేరో, నీ కొడుకు దేవాన్ష్ పేరో పెట్టకుండా అంబేద్కర్ పేరు ఎందుకు పెట్టారు. అమరావతిలో 125 అడుగుల ఎన్టీఆర్ విగ్రహం పెట్టొచ్చుకదా...కానీ అంబేద్కర్ విగ్రహమే ఎందుకు పెట్టాలనుకన్నారు.?

**లోకేష్:** బలహీన వర్గాల పిల్లలు విదేశాల్లో చదవాలనే ఆలోచనతోనే విదేశీ విద్య పెట్టాం. ఒకరు వెళ్తే వారిద్వారా మరికొందరు వెళ్తారని విదేశీ విద్య తీసుకొచ్చాం. విద్య అందరి హక్కు అని అంబేద్కర్ రాజ్యాంగంలోనే చెప్పారు..అందుకే విదేశ విద్యకు ఆయన పెట్టాం. కానీ సైకో వచ్చాక అంబేద్కర్ పేరు తొలగించి సైకో జగన్ విదేశీ విద్య అని పెట్టుకున్నారు. ఇది అంబేద్కర్ పట్ల చిన్నచూపు కాదా.? రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదు..రాజారెడ్డి రాజ్యాంగం అమలువుతోంది. అందుకే బలహీన వర్గాలపై దాడులు జరుగుతున్నాయి. రాజధానిపై అనేక ఆరోపణలు చేశారు. పాలనా సౌలభ్యం కోసమే రాజధాని ఒకచోట పెట్టాం. రాజధాని పెట్టింది ఎస్సీ నియోజకవర్గంలో. రాజధానిలో పేదప్రజల కోసం 5 శాతం భూమిని చంద్రబాబు కేటాయించారు. అంబేద్కర్ ను ఆదర్శంగా చంద్రబాబు తీసుకుంటారు కాబట్టే రాజధానిలో 125 అడుగుతు విగ్రహం పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు.

**డాక్టర్ పిల్లా చంద్రం (ఏపీ పాఠశాలల పేరెంట్స్ అసోషియేషన్ అధ్యక్షుడు):** దళితులను జగన్ రెడ్డి మోసం చేసినట్లు ఏ సీఎం కూడా మోసం చేయలేదు. టీడీపీ అధికారంలోకి వచ్చాక జగన్ రద్దు చేసిన పథకాలు మళ్లీ ప్రవేశపెడతారా.? 1983 ఎన్టీఆర్ గురుకులాలు తీసుకొచ్చారు..వీటిల్లో దళిత పిల్లులు బాగా చదువుకుంటున్నారు. దళితులు ఇప్పటికీ కోటా బియ్యం తింటున్నారు. సన్నబియ్యం ఇస్తామని జగన్ ఇవ్వలేదు. సన్నబియ్యం మీరు వచ్చాక అందిస్తారా.?

**లోకేష్ :** ఈ ప్రభుత్వం దళితులకు ఆపేసిన 27 సంక్షేమ పథకాలు తిరిగి ప్రారంభిస్తాం. విదేశీ విద్య, బెస్ట్ అవెయిల్ బుల్, సబ్ ప్లాన్ లాంటి కార్యక్రమాలు తిరిగి ప్రారంభిస్తాం. డిగ్రీ గురుకులాలను దామాషా ప్రకారం ఎక్కడ ఏర్పాటు చేయాలో చూసుకుని ఏర్పాటు చేస్తాం. ఈ ప్రభుత్వం తన్నే దున్నపోతు లాంటింది. పాలిచ్చేది టీడీపీ-జనసేన ప్రభుత్వం. ప్రజలంతా ఆలోచించాలి..ఈ ప్రభుత్వం రూ.12 లక్షల కోట్లు అప్పుల చేసింది. అందుకే విద్యుత్ బిల్లులు, బస్సు ఛార్జీలు, పెట్రోల్, డీజల్, గ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు పెంచింది. ఇంటిపన్ను, చెత్తపన్నుతో ప్రజల్ని బాదుతున్నారు. చేసిన అప్పులు తీర్చడానికే ప్రజల ముక్కుపిండుతున్నారు. చంద్రబాబు హయాంలో ఒక్కసారి కూడా ఛార్జీలు పెంచలేదు. మన ప్రభుత్వం రాగానే ఆపేసిన సంక్షేమ పథకాలు తిరిగి ప్రారంభిస్తాం. 5 ఏళ్లలో ఆర్థిక వనరులు సమకూర్చుకుని మెరుగైన సంక్షేమ పథకాలు అమలు చేస్తాం.

**చీలి విజయ (దళిత మహిళాశక్తి చైర్ పర్సన్):** మీరు మంత్రిగా ఉన్నప్పుడు దళిత కాలనీ నుండే అభివృద్ధి చేశామన్నారు. కానీ ఇప్పుడు మా దళిత కాలనీల్లో ఈ చెత్త సీఎం చెత్త పన్ను కట్టించుకుంటూ మా దళితుల దగ్గర చెత్త వేస్తున్నారు. చెత్తపన్ను కట్టించుకుంటూ చెత్త తీసేయడం లేదు. నవంబర్ 27న జగ్గంపేట మండలం ఏర్పేడులో ఆడుకుంటున్న పిల్లలు అనారోగ్యానికి గురై జీజీహెచ్ లో వైద్యం తీసుకుంటున్నారు. మా దళిత కాలనీలను మీ ప్రభుత్వం వచ్చాక శుభ్రంగా ఉంచుతారా.?

**లోకేష్ :** ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన చెత్తపన్ను ఎత్తేసే బాధ్యత టీడీపీ తీసుకుంటుంది. దళితులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ దళిత కాలనీలకు అందిస్తాం.

- మిగతా వివరాలు 5వ పేజీలో





## వైసీపీ అహంకార ప్రభుత్వం పోయి...

# దళితుల ఆత్మగౌరవం గెలవాలి!



4వ పేజీ తరువాయి...

**జనుపల్లి శ్రీనివాస్/కోడికత్తి శ్రీను కుటుంబ సభ్యులు :** జనుపల్లి శ్రీనివాస్ నా తమ్ముడు. చేయని నేరానికి నా తమ్ముని జైల్లో అన్యాయంగా పెట్టారు. శ్రీను దాడి చేశారంటే ఎవరూ నమ్మరు. దాడి జరిగిన తర్వాత మా తరపున న్యాయస్థానంలో పోరాడతానన్న సలీమ్ అనే న్యాయవాదిని ఇబ్బంది పెట్టాలని చూశారు. నాలుగేళ్లు దాటినా దాడిపై జగన్ స్పందించడం లేదు. కలవడానికి అపాయింట్మెంట్ ఇవ్వండంటే జగన్ ఇవ్వలేదు. విశాఖకు చెందిన దళిత నేత వెంకట్రావు మాకు సాయం చేయడానికి ప్రయత్నిస్తే పోలీసులు ఆయన ఇంటిని చుట్టిముట్టారు. కూలీ పనులకు వెళ్లి వచ్చిన డబ్బులతో శ్రీను జగన్ కు ఫ్లెక్సీ వేయించాడు..ఆ విశ్వాసం కూడా జగన్‌కు లేదు.

**లోకేష్ :** ఎన్నికల ముందు శ్రీను చేతికి కోడికత్తి నేను ఇచ్చి జగన్ పై హత్యాయత్నం చేయించానని ప్రచారం చేశారు. కోడికత్తి డ్రామా, బాబాయ్ గుండెపోటు డ్రామాలు చూశాం. దాడులు చేసింది వాళు ..నెపం మాత్రం నాపై పెట్టారు. కేసు వీగిపోయి శ్రీను బయటకు రావాలంటే నిమిషం చాలు. కానీ జగన్ కోర్టుకు వెళ్లడు..విచారణకు సహకరించడు. ఏమీలేనిదానికి ఐదేళ్లుగా శ్రీను జైల్లో ఉన్నాడు. న్యాయ పోరాటానికి శ్రీను కుటుంబ సభ్యలకు అండగా ఉంటాం.

**ఎం.కిరణ్ :** ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కిరణ్ కుమార్ తీసుకొచ్చారు. సబ్ ప్లాన్ నిధులు చంద్రబాబు మా కోసమే ఖర్చు చేశారు. కానీ ఈ ప్రభుత్వం సరిగా ఖర్చే చేయలేదు. అందరికీ ఇచ్చే పథకాలే మాకూ ఇస్తున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక మా సబ్ ప్లాన్ నిధులు మాకే ఖర్చు చేస్తారా.?

**లోకేష్ :** సబ్ ప్లాన్ నిధులు ఎస్సీ, ఎస్టీలకే ఖర్చు చేస్తాం. సబ్ ప్లాన్ నిధులకు చట్టబద్ధత ఉంది..దాన్ని ఈ ప్రభుత్వం ఉల్లంఘించింది. టీడీపీ వచ్చాక పేదరికం నుండి బయటకు వెళ్లేందుకు సబ్ ప్లాన్ నిధులు ఎస్సీ, ఎస్టీలకే ఖర్చు చేస్తాం. నేను సైకో జగన్ లా పరదాలు కట్టుకుని రావాలనుకోవడం లేదు. నేను ఏనాడూ తప్పు చేయలేదు కాబట్టే గర్వంగా ప్రజల ముందుకు వచ్చా. దాదాపు 3,000 కిమీ నడిచా...మీరు మాకు చేసిందేంటని ఎవరూ అడగలేదు. అది టీడీపీ చిత్తశుద్ధి. మేము ఇచ్చిన హామీలను అమలు చేస్తాం.

**రామ్ జీ, (మాలమహానాడు, కొత్తపల్లి):** పాదయాత్ర మొదలుపెట్టాక దళితుల ఇబ్బందులు తెలుసుకున్నారు. జగన్ అధికారంలోకి రావడానికి కారణం దళితులే. మేము ఓట్లేశాక మాకు కొత్తపథాకలు తీసుకురాకుండా ఉన్న పథకాలు తొలగించారు. రిజర్వేషన్లు అమలు చేయడంలేదు. అసైన్డ్ భూమలు స్వాధీనం చేసుకుంటున్నారు. ఎంఎస్ఎంఈ రాయితీలు ఇవ్వడం లేదు. జగన్ లా మీరు కూడా మమ్మల్ని వదిలేస్తారా.?

**లోకేష్ :** 2014లో టీడీపీ రాగానే రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2వేలు చేశాం. బీమా ఇస్తామని చెప్పకపోయినా అమలు చేశాం. పసుపుకుంకుమ, అన్నదాత సుఖీభవ, అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశాం. సబ్ ప్లాన్ పక్కాగా అమలు చేశాం. దళిత కాలనీల్లో నివసించేవారికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తాం. ఓనర్ కం డ్రైవర్ గా ఉపాధి కల్పించాం. పనులు చేసుకునేందుకు జీవో కూడా ఇచ్చాం. ప్రభుత్వానికి వాహనాలు అవసరం ఉంటే కార్పొరేషన్ ద్వారా కొన్న వాహనాలకు మొదటి ప్రాధాన్యం ఇచ్చాం. ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తాం. ఆత్మగౌరవంతో పని చేయాలనే జేసీబీలు ఇచ్చి పనులు కల్పించాం. నేను పాదయాత్ర గంగాధర నెల్లూరులో చేస్తున్నప్పుడు..ఒక యువకుడు వచ్చి నాకు గతంలో 3 లారీలు ఉన్నాయి...ఇప్పుడు డ్రైవర్ గా మారాను అన్నాడు. పేదవాడు పేదవాడుగా ఉండాలనేది ఈ ప్రభుత్వం ఆలోచన. సొంత కాళ్లపై నిలబడాలనేది టీడీపీ ప్రభుత్వ విధానం. తలెత్తుకునేలా ఉండేలా చేసింది టీడీపీనే. ఆ ఆలోచనతోనే చంద్రబాబు విదేశీ విద్య తీసుకొచ్చారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి చేసి పేదరికం లేని రాష్ట్రంగా చేసే బాధ్యత టీడీపీ తీసుకుంటుంది.

**కన్యా నాగభూషణం :** జీఎంసీ బాలయోగికి లోక్ సభ స్పీకర్ గా అవకాశం ఇచ్చారు. ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్ చేశారు. 2024లో టీడీపీ వచ్చాక మళ్లీ దళిత శాసనసభ్యులకు ఈ అవకాశం ఇస్తుందా.?

**లోకేష్ :** దళితులకు గౌరవం ఇచ్చిన పార్టీ టీడీపీనే. దళితుల తరపున పోరాడిన వారిపై ఈ ప్రభుత్వం కేసులు పెడుతోంది. ఎంఎస్.రాజుపై ఈ ప్రభుత్వం దొంగ కేసులు పెడుతోంది. టీడీపీ వచ్చాక మళ్లీ దళితులు తలెత్తుకుని బతికేలా చేస్తాం.



**తాటి సత్యనారాయణ, రాజోలు :** దళితులకు పూర్వం నుండి పడుతున్న అవస్థలు, వివక్షను అరికట్టేందుకు అట్రాసిటీ చట్టం వచ్చింది. కానీ అదే చట్టంతో మాపై కేసులు పెట్టి జైల్లో పెడుతున్నారు. దళిత నాయకులపైనా కేసులు పెడుతున్నారు. ఈ రోజుల్లో కూడా మాపై వివక్ష ఇంకా కొనసాగుతోంది. ఉపముఖ్యమంత్రిని జగన్ తన పక్కన కూర్చోనివ్వకుండా నిలబెట్టారు. టీడీపీ ప్రభుత్వంలో అట్రాసిటీ చట్టాన్ని పటిష్టం చేసి రక్షణ కల్పిస్తారా.?




**లోకేష్ :** చట్టాల్ని అమలు చేసే బాధ్యత టీడీపీదే. హోంమంత్రి వనిత దళితులను కాపాడే పరిస్థితి లేదు. ఆమే వెళ్లి దళితున్ని చంపిన అనంతబాబుతో కూర్చుంటున్నారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామిని కూర్చోనివ్వకుండా నిలబెట్టారు. టీడీపీ ఉన్నప్పుడు అట్రాసిటీ యాక్ట్ చట్టబద్ధంగా అమలు చేశాం. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. 4 నెలల్లో మన ప్రభుత్వం వస్తుంది నిఖార్సుగా అట్రాసిటీ చట్టం అమలు చేస్తాం.

**మహాసేన రాజేష్ :** బెస్ట్ అవెయిలబుల్ స్కూళ్ల పథకం ద్వారా దళితుల పిల్లలు మంచి స్కూళ్లో చేర్పితే మీ ప్రభుత్వమే ఫీజులు చెల్లించింది. పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ కూడా అందించారు. కానీ జగన్ వచ్చాక స్కూళ్లకు రంగులు వేసుకున్నారు తప్ప ఏమీ చేయలేదు. గురుకులాల వ్యవస్థను ఎన్టీఆర్ తీసుకొచ్చారు.

**లోకేష్ :** ఎన్టీఆర్ ఎయిడెడ్ స్కూల్లో చదివారు. కానీ ఈ ప్రభుత్వం వాటిని కూడా చంపేసింది. కుటుంబం పేదరికం నుండి బయటకు రావాలంటే చదివించాలని చంద్రబాబు నమ్మారు. దగ్గర్లో ప్రభుత్వ పాఠశాల లేకుంటే ప్రైవేటు స్కూళ్లో చేర్చుకుంటే ఫీజులు చెల్లించాం. కానీ ఈ ప్రభుత్వం వాటిని రద్దు చేసింది. టీడీపీ వచ్చాక బెస్ట్ అవెయిలబుల్, విదేశీ విద్య, పీజీ విద్యార్థులకు పీజు రీయింబర్స్ మెంట్ అమలు చేస్తాం.

**మెహేమియా :** తెలంగాణలో ప్రియాంక రెడ్డి చనిపోతే రాష్ట్రంలో దిశ చట్టం తీసుకొచ్చారు. కానీ రమ్యను చంపారు. పులివెందుల్లో నాగనమ్మను చంపారు. దీనిపై చర్యలు తీసుకోలేదు. దళితులు హింసకు గుర్యారు. నేను వైసీపీ జెండాను మోశాను. ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అనుచరలు కోడికత్తి శ్రీను కుటుంబ సభ్యలను బెదిరించారు. వైసీపీపై దళితులంతా యుద్ధం చేస్తారు.

**లోకేష్ :** నాగమ్మ కుటుంబానికి న్యాయం చేయాలని పోరాడిన దళిత నేతలపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశారు. కనీసం నాగమ్మ కుటుంబం దగ్గరకు వెల్లనీయలేదు. పులివెందుల్లోనే అలాంటి పరిస్థితి ఉందంటే ఇక రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితి ఉంటుంది. టీడీపీ రాగానే దళితులను ఆదుకుంటాం.



**పైడి హర్ష, కావలి :** మా అమ్మను సర్పంచ్ గా నిలబెట్టాను. ఎమ్మెల్యే రాంరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కాలేజీలో ఉన్న డ్రైనేజీని మా పొలాల్లోకి వదిలారు. దాని మీద నేను రైతులతో కలిసి ధర్నాలు చేశాం. సర్పంచ్ గా మా అమ్మ నామినేషన్ విత్ డ్రా చేసుకోవాలని బెదిరించారు. పెద్దపెద్ద వాళ్లే మానున్నారు..నీకేంటి అంత తుత్తర అని బెదిరించారు. విత్ డ్రా చేసుకోకపోవటంతో నా లారీలు తిరగనివ్వలేదు. వారానికొక స్టేషన్ కు తిప్పారు. వ్యాపారం లేదు...కిస్తీలు కట్టాలి. నా పెద్ద కూతురుకు బంగారు గొలుసు చేయించా..దాన్ని కుదువపెట్టి కిస్తీ కట్టాను. కుటుంబాన్ని పోషించుకోగలుగుతానా అని బాధతో ఎమ్మెల్యే ఇంటిముందుకు వెళ్లి సెల్ఫీ తీసి గడ్డిమందు తాగాను. నేను బతకనని డాక్టర్లు చెప్పారు. నాకు రూ.30 లక్షలు వైద్యానికి అయింది..నా బిడ్డలను చంద్రబాబు దత్తత తీసుకుని చదివిస్తున్నారు. చలో కావలికి వస్తుంటే ఎం.ఎస్.రాజును 30 గంటల పాటు అడవుల్లో తిప్పారు. మా అమ్మ, నాన్న ఫిర్యాదు చేస్తే తీసుకోలేదు. రాజీ చేయకుంటే మరో కేసు పెడతామని హెచ్చరించారు.

**లోకేష్ :** దళితులపై జరిగే దాడులపై పోరాడుతున్న ఎం.ఎస్.రాజుపై కేసులు పెట్టి ఈ ప్రభుత్వం వేదిస్తోంది. దళితుల తరుపు మాట్లాడిన వారి గొంతులను నొక్కుతోంది ఈ ప్రభుత్వం. దళితులు కనీసం నామినేషన్ కూడా వేయకూడదంట. గట్టిగా మాట్లాడితే కొట్టి చంపేస్తున్నారు. గొంతు విప్పితే రౌడీషీట్ తెరుస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళితులంతా ఆలోచించాలి. మన గళం విప్పకపోతే ఇంకా చితక్కొట్టి చంపేస్తారు. గళం విప్పి తాడేపల్లి ప్యాలెస్ లో పడుకునే సైకోకు వినిపించేలా నినదించాలి.

**కందవల్ల లక్ష్మీ (రాజానగరం):** రాజానగరంలో బ్లేడ్ బ్యాచ్, డ్రగ్స్ బ్యాచ్ ఎక్కువగా ఉంది. జక్కంపూడి రాజా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఎస్సీలం చాలా ఇబ్బందుల్లో ఉన్నాం. మహిళలకు కూడా కుటుంబాలను పోషించుకుకోవడానికి ఇబ్బందులు పడుతున్నాం. మహిళలకు భరోసా ఇచ్చేందుకు ఏదోఒకటి చేయాలి.

**లోకేష్ :** మహిళలను ఆదుకునేందుకు చంద్రబాబు, పవనన్న కలిసి మహాశక్తి పథకం ప్రవేశపెట్టారు. 18 నుండి 59 ఏళ్ల మధ్య వయసున్న మహిళలకు నెలకు చూ.15 వందలు ఇస్తారు. తల్లికి వందనం ద్వారా ఒక్కో విద్యార్థికి రూ.15 వేలు ఇస్తాం. నిరుపేద కుటుంబాలను ఆదుకునేందుకు మహాశక్తి కార్యక్రమం ప్రవేశపెట్టారు. టీడీపీ ప్రభుత్వం రాగానే ఆడుకుంటాం.

**ప్రశ్న :** కొడవలి గ్రామంలో వైసీపీ నేతలు మట్టితోలుతున్నారు..అడిగితే కేసులు పెడతున్నారు. చిర్ల జగ్గిరెడ్డి అంబేద్కర్ విగ్రహం పెడతామని పెట్టలేదు..నిధులు మంజూరైనా స్పందించడం లేదు.

**లోకేష్ :** ఇసుకలో రోజూ రూ.3కోట్లు జగన్ దోచుకుంటున్నారు. ఎవరన్నా అడిగితే దళితులకు గుండు కొట్టిస్తున్నారు. వరప్రసాద్ అనే యువకుడికి స్టేషన్ లో గుండుకొట్టించారు. టీడీపీ వచ్చిన వెంటనే ఆపేసిన 27 పథకాలు ప్రవేశపెడతాం. అట్రాసిటీ కేసును బలోపేతం చేస్తాం. టీడీపీ – జనసేన అధికారంలోకి వచ్చాక ఏం చేస్తామన్నది ప్రతి గడపకు మీరు తీసుకెళ్లాలి.



## సత్యనారాయణ, నూకరత్నం (హత్యకు గురైన దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం కుటుంబసభ్యులు)

సుబ్రహ్మణ్యంను అనంతబాబు చంపి మా ఇంటికి డెలివరీ చేశారు. ఇప్పటికీ మాకు న్యాయం చేయలేదు. లొంగిపోతామని అనంతబాబు అనుకున్నారు. మీరంతా న్యాయం జరిగే వరకూ మాకు అండగా నిలవాలి. బిడ్డను కోల్పోయి కుమిలిపోతుంటే చంద్రబాబు అండగా ఉన్నారు. మా కొడుకు లేని బాధ తీర్చలేనిది. డబ్బులివ్వాలుంటే రేపు పోతాయి..కానీ నిజాయితీగా నిలబడాలి. తప్పు చేసిన అనంతబాబు ధైర్యంగా బయట తిరుగుతున్నారు.

**లోకేష్:** సుబ్రహ్మణ్యంను హత్య చేయడమేకాకుండా కుటుంబాన్ని వేధించారు. వారిని లొంగదీయాలని ప్రయత్నించారు. కానీ వీళ్లు గట్టిగా నిలబడి హత్య అని చెప్పాకే కొంచం కేసు ముందుకు వెళ్లింది. మంచి భవిష్యత్తు ఉన్న సుబ్రహ్మణ్యంను అనంతబాబు గంజాయిమత్తులో కొట్టి చంపారు. శవాన్ని కారులో తీసుకొచ్చి ప్రమాదం జరిగిందని చిత్రీకరించేందుకు ప్రయత్నించారు. ఆ కుటుంబానికి టీడీపీ అండగా ఉంది. మేము అధికారంలోకి వచ్చాక సుబ్రహ్యణ్యం హత్యపై సీబీఐ విచారణ వేస్తాం. ఇందులో ప్రమేయ మున్న వారిని, అనంతబాబును కాపేండేందుకు ప్రయత్నించిన ఖచ్చితంగా కచ్చితంగా శిక్షిస్తాం.

# తెలంగాణలో ఆరుగురు మంత్రుల ఓటమి








తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి నిరాశ ఎదురైంది. హస్తం పార్టీ విజయం సాదించింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత దాదాపు పదేళ్ల పాటు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితికి ఇది తొలి ఓటమి కాగా.. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కాంగ్రెస్ పార్టీ తొలిసారి అధికారంలోకి రాబోతోంది. గత ఎన్నికల్లో 88 స్థానాల్లో గెలుపొందిన భారాస ఈసారి 39 స్థానాలకే పరిమితమైంది. సీఎం కేసీఆర్ సహా, పలువురు మంత్రులకు ఈ క్రమంలో చేదు అనుభవం ఎదురైంది. పలువురు మంత్రులు గట్టెక్కినా మునుపటి మెజారిటీ మాత్రం అందుకోలేకపోయారు.

ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ గజ్వేల్‌తో పాటు కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. గజ్వేల్లో మరోసారి విజయం అందింది. కానీ కామారెడ్డిలో నిరాశ ఎదురైంది. ఇక్కడ భాజపా అభ్యర్థి వెంకట రమణారెడ్డి విజయం సాధించారు. కేసీఆర్ రెండో స్థానానికి పరిమితమయ్యారు. ఇదే స్థానం నుంచి పోటీ చేసిన రేవంత్ రెడ్డి మూడో స్థానంలో నిలిచారు.

ఈ సారి ఎన్నికల్లో ఆరుగురు మంత్రులకు షాక్ తగిలింది. ఇంద్రకరణ్ రెడ్డి (నిర్మల్), కొప్పుల ఈశ్వర్ (ధర్మపురి), ఎర్రబెల్లి దయాకర్ రావు (పాలకుర్తి), నిరంజన్ రెడ్డి (వనపర్తి), పువ్వాడ అజయ్ కుమార్ (ఖమ్మం), శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్) ఓటమి పాలయ్యారు. గత ఎన్నికల్లో కేవలం 441 ఓట్లతో గట్టెక్కిన కొప్పుల ఈశ్వర్.. ఈసారి మాత్రం ఓటమి నుంచి తప్పించుకోలేకపోయారు.

2018 అసెంబ్లీ ఎన్నికల్లో 53 వేల ఓట్లతో గెలుపొందిన ఎర్రబెల్లి దయాకర్ రావు.. ఈ సారి కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. గత ఎన్నికల్లో 51 వేల ఓట్లతో గెలుపొందిన మంత్రి నిరంజన్ రెడ్డి.. ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి టీ మేఘారెడ్డి చేతిలో ఓటమి పాలవ్వగా.. గతసారి 57 వేలతో గెలుపొందిన శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాసరెడ్డి చేతిలో ఓడిపోయారు.

తగ్గిన మెజారిటీలు

గత సారి మంత్రులుగా పనిచేసిన వారిలో కేటీఆర్, హరీశ్‌రావు, తలసాని, జగదీశ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సబిత, గంగుల మరోసారి గెలుపొందారు. తలసాని, సబితా ఇంద్రారెడ్డి మెజారిటీలు గతం కంటే మెరుగయ్యాయి. సబిత గత ఎన్నికల్లో దాదాపు 9 వేల ఓట్లతో గెలుపొందగా.. ఈ సారి మెజారిటీ 26 వేలకు పెరిగింది. తలసాని గతంలో 30వేల మెజారిటీతో గెలుపొందగా.. ఈ సారి 41వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

సిద్ధిపేట నుంచి పోటీ చేసిన మంత్రి హరీశ్ రావు మరోసారి విజయం సాధించారు. గత ఎన్నికల్లో 1.18 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందిన ఆయన.. ఈసారి 82వేల మెజారిటీకి పరిమితమయ్యారు. సిరిసిల్ల నుంచి పోటీ చేసిన కేటీఆర్ గతంలో 89వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందగా.. ఈ సారి 30వేల ఓట్లకు పరిమితయ్యారు. మేడ్చల్ నుంచి పోటీ చేసిన మల్లారెడ్డి గత ఎన్నికల్లో 87 వేల ఓట్లతో గెలుపొందగా.. ఈసారి 33వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. గంగుల కమలాకర్ 14వేల ఓట్లతో గెలుపొందగా.. ఈసారి కేవలం 300 ఓట్ల తేడాతో భాజపా అభ్యర్థి బండి సంజయ్‌పై విజయం సాధించారు.



## విభిన్న ప్రతిభావంతులకు గుర్తింపునిచ్చిన ఘనత టీడీపీదే: దేవినేని ఉమా

విభిన్న ప్రతిభావంతులకు గుర్తింపు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడి అదేశాలతో విభిన్న ప్రతిభావంతుల విభాగం గౌరవ అధ్యక్షుడు గోనుగుంట్ల కోటేశ్వరరావు అధ్యర్యంలో మంగళవారం పార్టీ జాతీయ కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, బుచ్చి రాంప్రసాద్, కంచర్ల శ్రీనివాస్, విభిన్న ప్రతిభావంతుల విభాగం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పూదోట సునిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవినేని మాట్లాడుతూ విభిన్న ప్రతిభివంతులకు ఆర్థిక ఇబ్బందులు తొలగించి అండగా ఉండేందుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుతోపాటు అనేక విధాలుగా గుర్తింపునిచ్చి వారిని వృద్ధిలోకి తెచ్చింది ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు మాత్రమేనన్నారు. విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు చెప్పడానికి కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి నోరు రావడం లేదని విమర్శించారు. రాష్ట్రస్థాయిలో వారి కోసం సమావేశం ఏర్పాటు చేసే ధైర్యం ముఖ్యమంత్రికి లేదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత విభిన్న ప్రతిభావంతుల కోసం పలు కార్యక్రమాలు అమలు చేస్తామన్నారు. దివ్యాంగుల వివాహం సందర్భంగా చదువుతో నిమిత్యం లేకుండా లక్ష రూపాయల ప్రోత్సాహం ఇప్పిస్తామన్నారు. ఉచితంగా ట్రై సైకిళ్లు ఇప్పిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో 1000 మందికి పైగా దివ్యాంగులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నీలా జోజిబాబు, దుర్గారావు, శ్రీనివాసగౌడ్, వెంకటరావు, ఎల్లప్ప, వీరారెడ్డి, రాము, జాకబ్, సాయి జనార్దన్, బాలు, మధుసూదన్, బాలరాజు, రాధాకృష్ణ, బాషా, పుద్దయ్య, లక్ష్మి, భార్గవి, శిరీష, కార్తీక, తదితరులు పాల్గొన్నారు.

బుచ్చి రాంప్రసాద్ మాట్లాడుతూ విదేశాలకు వెళ్ళి చదువుకోవాలనుకునే దివ్యాంగులకు ఎన్ఆర్ఐల ద్వారా ఆర్థికంగా అండదండలు అందిస్తామని హామీ ఇచ్చారు.

పూదోట సునీల్ మాట్లాడుతూ దివ్యంగులు ఎదుర్కొంటున్న సనుస్యలు సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి తేవాలన్నారు.

విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర గౌరవ అద్యక్షుడు గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ వికలాంగుల పింఛన్ రూ.5000కు పెంచాలని, ప్రతభ ఆధారంగా బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, ఉన్నత చదువులు చదువుకునే దివ్యాంగులకు ఉచితంగా ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్ ఫోన్‌లు ఇవ్వాలన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక చంద్రబాబుతో మాట్లాడి ఇవన్నీ అమలు జరిగేలా చూస్తామన్నారు. దివ్యాంగులకు ఉచిత గృహా నిర్మాణం ప్రభుత్వమే చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కంచర్ల శ్రీనివాస్ 1000 మందికి దుప్పట్లు, స్వీట్లు పంపిణి చేశారు.

**బిజెపి-3, కాంగ్రెస్-1**

# ఉత్తర భారతంలో బిజెపి, మోదీ హవా

**కాంగ్రెస్ నుంచి రాజస్తాన్, చత్తీస్‌ఘడ్‌ల కైవసం**
**2018 ఎన్నికల పూర్వస్థితిని తిరిగి రాసిన బిజెపి**
**భారాస నుంచి తెలంగాణను చేజిక్కించుకున్న కాంగ్రెస్**

నిన్నటితో ముగిసిన నాలుగు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాల్లో గెలిచి తన హవా చాటుకుంది. ఇందులో ప్రస్తుతం అధికారంలో ఉన్న మధ్యప్రదేశ్‌ను తిరిగి గెలుచుకొని రాజస్థాన్, చత్తీస్‌ఘడ్‌లను కాంగ్రెస్ నుంచి కైవసం చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ దక్షిణాదిలో మరో రాష్ట్రంలోకి అధికారంలోకి రాగా, ఉత్తర భారతంలో ఎన్నికలు జరిగిన మూడు రాష్ట్రాల్లో విజయఢంకా మోగించి బిజెపి తనపట్టు బిగించుకుంది.

ఈ నాలుగు రాష్ట్రాల ఎన్నికల్లో పోలైన ఓట్ల కౌంటింగ్ నిన్న పూర్తయింది. ఫలితాలకు సంబంధించి అందిన సమాచారం మేరకు మధ్యప్రదేశ్‌లో అధికార బిజెపి భారీ మెజార్టీ సాధించింది. ఆ రాష్ట్ర శాసనసభలో మొత్తం 230 స్థానాలు ఉండగా అధికార బిజెపి 164 స్థానాలను గెలుచుకొని దాదాపు 75 శాతం సీట్లను గెలచుకునే స్థితిలో ఉంది. ప్రతిపక్ష కాంగ్రెస్ కేవలం 65 స్థానాలను మాత్రమే గెలుచుకొని ఆశించిన ఫలితాల కంటే భారీగా వెనకబడింది. 2018 శాసనసభ ఎన్నికల్లో మధ్యప్రదేశ్‌లో అప్పటి ప్రతిపక్ష కాంగ్రెస్ 114 స్థానాలను గెలుచుకొని ప్రభుత్వం ఏర్పాటు చేయగా తర్వాత కొందరు అధికార పార్టీ ఎమ్మెల్యేల ఫిరాయింపుతో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఈ ఎన్నికల్లో మరోసారి విజయం సాధించింది.

200 శాసనసభ స్థానాలు కలిగిన రాజస్థాన్ ఎన్నికల్లో ప్రతిపక్ష బిజెపి అంచనాలకు మించి 115 సీట్లు గెలుచుకోగా అధికార కాంగ్రెస్ 70 స్థానాలకు మాత్రమే పరిమితమైంది. బిఎస్‌పి రెండు సీట్లు, ఇతరులు 13 గెలుచుకున్నారు. గత 25 ఏళ్లుగా ప్రభుత్వాలు మారే సంప్రదాయం ఈ ఎన్నికల్లో కూడా కొనసాగింది. 2018 ఎన్నికల్లో అప్పటి కాంగ్రెస్ 100 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా బిజెపి 73 సీట్లు గెలుచుకుంది. ఈ ఎన్నికల్లో 41 స్థానాలను అధికార కాంగ్రెస్, ఇతరుల నుంచి బిజెపి కైవసం చేసుకోగలగడం విశేషం.

కాంగ్రెస్ అధికారంలో ఉన్న చత్తీస్‌ఘడ్‌లో మొత్తం 90 శాసనసభా స్థానాల్లో ప్రతిపక్ష బిజెపి 54 స్థానాలను గెలుచుకొని అధికార కాంగ్రెస్‌ను 35 సీట్లుకే పరిమితం చేసింది. బిఎస్‌పి ఒక సీటు గెలుచుకుంది. రాష్ట్రంలో 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి ప్రతిపక్ష కాంగ్రెస్ 68 సీట్లను గెలుచుకోగా బిజెపి కేవలం 15 స్థానాలను మాత్రమే దక్కించుకోగల్గింది. ఈ ఎన్నికల్లో కేవలం 90 స్థానాలే ఉన్న శాసనసభలో 39 సీట్లను కాంగ్రెస్, ఇతరుల నుంచి కైవసం చేసుకోవడం గమనించదగ్గ విషయం.

### చరిత్ర తిరగరాసిన బిజెపి

2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌ఘడ్‌లలో విజయాలు సాధించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఏర్పాటు చేసింది. 2014లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో భారీ పరాజయాన్ని చవిచూసిన కాంగ్రెస్‌కు ఈ మూడు రాష్ట్రాల ఫలితాలు చాలా ఊరటనిచ్చాయి. కొద్ది నెలల్లో జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు ముందు ఆ మూడు రాష్ట్రాల శాసనసభలకు జరిగిన ఎన్నికల్లో విజయాలు సాధించి బిజెపి చరిత్ర తిరగరాయడం గమనార్హమని రాజకీయ పరిశీలకులు, విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ మూడు భారీ విజయాలతో సంప్రదాయంగా ఉత్తర భారతంలో తనకున్న ఆధిపత్యాన్ని బిజెపి మరింత బలిష్టం చేసుకున్నట్లుగా వెల్లడైంది.

**40 స్థానాలున్న మిజోరం శాసనసభకు జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపు నేడు జరుగుతుంది**

### గురితప్పిన ఎగ్జిట్ పోల్స్

గత నెల 30న పలు సంస్థలు వెల్లడించిన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు చాలా వరకు గురి తప్పాయి. తెలంగాణకు సంబంధించి ఎగ్జిట్ పోల్స్ ఇచ్చిన సంకేతాలు రుజవైనా తక్కిన మూడు రాష్ట్రాల్లో అవి వాస్తవానికి దూరంగా నిలిచాయి. తెలంగాణకు సంబంధించి వెల్లడైన 20 ఎగ్జిట్‌పోల్స్‌లో 15 కాంగ్రెస్ గెలుస్తుందని చెప్పిన మాట వాస్తవ రూపం దాల్చింది.

90 శాసనసభా స్థానాలు కలిగిన చత్తీస్‌ఘడ్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆరు ఎగ్జిట్‌పోల్స్ సూచించగా మరో రెండు హంగ్ ఏర్పడవచ్చని తెలిపాయి. వీటికి పూర్తి విరుద్దంగా 55 స్థానాలను గెలుచుకొని ప్రతిపక్ష బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుండడం ఎగ్జిట్‌పోల్స్ వైఫల్యాన్ని ఎత్తి చూపింది.

మధ్యప్రదేశ్ ఎన్నికలకు సంబంధించి ఆరు ఎగ్జిట్‌పోల్స్ నిర్వహింపబడగా అందులో రెండు మాత్రమే బిజెపికి అనుకూలంగా రాగా తక్కిన నాలుగు ఏ పార్టీకి స్పష్టమైన బహుమతి రాకపోవచ్చుని సంకేతాలు ఇచ్చాయి. అయితే నిన్న జరిగిన ఓట్ల లెక్కింపులో మధ్యప్రదేశ్‌లో బిజెపి సాధించిన ఘన విజయం ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అందలేదు.

రాజస్థాన్ ఫలితాలకు సంబంధించి మూడు ఎగ్జిట్‌పోల్స్‌లో రెండు బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని సూచించగా మరోక పోల్ హంగ్ ఏర్పడవచ్చునని అభిప్రాయపడింది. బిజెపికి అనుకూలంగా వచ్చిన ఎగ్జిట్‌పోల్స్‌లో కూడా ఇరు పార్టీలకు మధ్య పెద్ద వ్యత్యాసం ఉండకపోవచ్చుని భావించగా వాస్తవ ఫలితాల్లో బిజెపి 45 సీట్ల వ్యత్యాసంతో భారీ విజయాన్ని సాధించింది.

దాదాపు మూడు దశాబ్దాలుగా వెల్లడౌతున్న ఎగ్జిట్‌పోల్స్ పలు సందర్భాల్లో వాస్తవాలకు దూరంగా ఉండడం వాటిపై ప్రజల్లో అనుమానాలకు దారితీస్తోంది. ఈ ఎన్నికల్లో కూడా అంచనాలకు, వాస్తవాలకు ఉన్న వైరుధ్యం ప్రజాస్వామ్య ప్రేమికులను ఆందోళనకు గురిచేస్తూ ఎగ్జిట్‌పోల్స్ నిర్వహించే విధివిధానాలకు సంబంధించి పటిష్ట సంస్కరణలు చేయవలసిన ఆవశ్యకతను మరోసారి ఎత్తి చూపింది.

చైతన్యరథం

# తెలంగాణలో ఫలించిన కాంగ్రెస్ వ్యూహం

- రేవంత్‌రెడ్డి సమర్థ నాయకత్వం
- అధిష్టానం పూర్తి మద్దతు
- కలిసికట్టుగా పనిచేసిన అగ్రనాయకులు
- ప్రభావితం చేసిన హామీలు
- మెరిట్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక
- కేసీఆర్‌ను దీటుగా ఎదుర్కొన్న ప్రచార వ్యూహాలు



కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ అంటారు.. అగ్రనాయకులు తరచుగా ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సంధిస్తారు.. మరీ ముఖ్యంగా ఎన్నికల తరుణంలో. ఇదంతా గతమని రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో నిరూపించింది. ఏడాది క్రితం జరిగిన మునుగోడు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి డిపాజిట్ గల్లంతు.. ఇటువంటి పరిస్థితి నుంచి మెరుపువేగంతో బయటపడిన కాంగ్రెస్ తెలంగాణ ఏర్పడిన తరువాత తొలిసారి అధికారాన్ని హస్తగతం చేసుకుంది. పార్టీ అగ్ర నాయకత్వం నుంచి కింది స్థాయి కార్యకర్త వరకూ తాడోపేడో తేల్చుకునేందుకు అధికార పక్షంతో యుద్ధమే చేశారు. రేవంత్ నాయకత్వంలో విజయం సాధించారు..

### ప్రజల నాడి పట్టి..

తెలంగాణలో ప్రజల నాడిని తెలుసుకోవడంలో కాంగ్రెస్ విజయవంతమైంది. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి వంటి కీలక హామీల అమలుపై ప్రజలు పెదవి విరుస్తున్న సమయంలో హస్తం పార్టీ సరికొత్త వాగ్దానాలతో ప్రజల ముందుకు వచ్చింది. ఈ విషయంలో కర్ణాటకలో విజయవంతమైన ఫార్ములానే తెలంగాణలో పునరావృతం చేసింది. అన్ని వర్గాలను ఆకట్టుకునేలా ఇచ్చిన ఆరు వాగ్దానాలను అమలు చేస్తామని ప్రజలను మెప్పించడంలో విజయం సాధించింది.

వీటిల్లో మహిళలకు ప్రతినెలా రూ.2,500, రూ.500కే వంట గ్యాస్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం ముఖ్యమైనవి. రైతు భరోసా పెంపుతోపాటు.. కౌలు రైతులకూ రూ.12 వేలు ప్రకటించారు. గతంలో తమకు రైతు బంధు అందేది కాదని అసంతృప్తితో ఉన్న ఈ వర్గాలను కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఆకట్టుకుంది. దీనికి తోడు ఏకకాలంలో రూ. 2 లక్షలు రైతు రుణమాఫీ చేస్తామని కీలక హామీ ఇచ్చింది.

ఇక చేయూత పింఛన్లు రూ.4,000కు పెంపు, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10లక్షల వైద్యం, గృహజ్యోతిలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల పథకం, రూ.5 లక్షల విలువైన విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూళ్ల ఏర్పాటు వంటివి యువత నుంచి సాధారణ ప్రజల వరకూ పలువురిని ఆకట్టుకొన్నాయి.

### తొలి ఏడాదే 2లక్షల ఉద్యోగాలు..

తెలంగాణ ఉద్యమానికి మూలం నీళ్లు, నిధులు, నియామకాలు. ఇంతటి ప్రాముఖ్యమున్న నియామకాల అంశంలో కేసీఆర్ ప్రభుత్వం భారీగా విఫలమైందనే విమర్శలు వెల్లువెత్తాయి. టీఎస్ పీఎస్సీ పరీక్షల్లో డజనుకుపైగా లీకులు చోటు చేసుకోవడంతో దాదాపు 30 లక్షల మందికిపైగా అభ్యర్థులు భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ సమర్థంగా భుజానికెత్తుకొంది. తాము అధికారంలోకి వచ్చాక ఏడాదిలో రెండు లక్షల పోస్టులు భర్తీ చేస్తామని.. గ్రూప్ 1,2,3.4 నియామక ప్రక్రియల వివరాలను తేదీలతో సహా ప్రకటించింది. ఈ అంశం యువతను బాగా ప్రభావితం చేసింది. కాంగ్రెస్ విజయానికి అత్యంత బలంగా పనిచేసిన కారణాల్లో ఇది ప్రధానంగా నిలిచింది.

### సిట్టింగ్‌లపై వ్యతిరేకత..

అభ్యర్థుల ఎంపికలోనే సగం విజయం దాగి ఉంటుంది. ఈ విషయాన్ని భారాస మరిస్తే.. కాంగ్రెస్ మాత్రం తూ.చ. తప్పకుండా పాటించింది. తెలంగాణాలో పలువురు భారాస సిట్టింగ్ ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత ఉందని సర్వేలు ఘోషించాయి. కానీ, వీరిని తప్పించి కొత్తవారికి అవకాశం ఇస్తే.. అంతర్గత కుమ్ములాటలకు బీజం పడుతుందని పార్టీ అధినాయకత్వం భావించింది. ఈ వ్యతిరేకతను కేసీఆర్ చరిష్మా అధిగమిస్తుందనుకొంది. ఎన్నికల నోటిఫికేషనుకు ముందుగానే దాదాపు అందరు సిట్టింగ్‌లకు టికెట్లను ఖరారు చేశారు. మరోవైపు కాంగ్రెస్ మాత్రం అభ్యర్థుల ఎంపికలో చాలా జాగ్రత్తలు తీసుకొంది. అన్ని రకాల సర్వేలు పరిగణనలోకి తీసుకొని.. పలు దశల్లో అభ్యర్థుల పేర్లను వడగట్టి ఢిల్లీలో తుది జాబితాను ఖరారు చేయడం ఇప్పుడు ఫలితాన్నిచ్చింది. సొంత గూటికి వచ్చిన వారిని, భాజపా, భారాసల్లోని అసంతృప్తులైన తుమ్మల, పొంగులేటి, వివేక్, కోమటి రెడ్డి రాజగోపాల్, జూపల్లి కృష్ణారావు వంటి గెలుపు గుర్రాలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించి టికెట్లు ఇచ్చింది. అభ్యర్థుల ఎంపిక విషయంలో సహజంగా అగ్ర నాయకుల మధ్య జరిగే రచ్చ ఈ సారి కనబడలేదు. రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఈ విషయంలో సీనియర్ నాయకులను ఒకే మాటపై నడపగలిగారు.

కేసీఆర్ పోరాడి తెలంగాణ సాధించారన్న భావనతో భారాసకు పదేళ్ల పాటు ప్రజలు పట్టం కట్టారు. పదేళ్ల పాలన తరువాత ప్రజలు మార్పు కోరుకోవటం సహజం. ప్రజానాడిని గమనించిన కాంగ్రెస్ అధినాయకత్వం పార్టీలోని అంతర్గత విభేదాలను సద్దుమణిగేలా చేసింది. రేవంత్ రెడ్డి సహా ఎవరూ తామే ముఖ్యమంత్రి అభ్యర్థి అని చెప్పి వివాదాలకు కారణం కాలేదు. పద్ధతి ప్రకారమే నాయకుడి ఎంపిక ఉంటుందని సీనియర్లతో కూడా చెప్పించగలిగారు. ఈ పరిణామం పార్టీ ఐకమత్యాన్ని బలంగా తెలియజేసింది. ఈ క్రమంలోనే భారాసకు బలమైన ప్రత్యామ్నాయంగా కాంగ్రెసు ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో రేవంత్ రెడ్డి విజయం సాధించారనే చెప్పాలి. ఇది తాడో పేడో తేల్చుకోవాల్సిన సమయమని.. సర్వశక్తులు ఒడ్డి పోరాడాలని పార్టీ నాయకులు కార్యకర్తలను సమాయత్తం చేశారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెసుకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను ఆడిగి.. ఒప్పించగలిగారు.

### కేసీఆర్‌కు దీటుగా రేవంత్..!

తెలంగాణలో కేసీఆర్ ను ఢీకొట్టే విషయంలో రేవంత్ రెడ్డి చాలా దూకుడుగా వ్యవహరించారు. టికెట్ల పంపిణీ విషయంలో వచ్చిన కొన్ని విమర్శలను చాకచక్యంగా తిప్పికొట్టారు. మరోవైపు రేవంత్‌కు పార్టీ అధిష్టానం పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. కామారెడ్డిలో తీవ్రమైన పోటీ ఉంటుందని తెలిసినా.. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఓడిస్తానని రేవంతే నేరుగా బరిలోకి దిగడం అభిమానుల్లో ఉత్సాహాన్ని కలిగించింది. అభ్యర్థుల ఎంపిక విషయంలో కూడా పార్టీ అధినాయకత్వాన్ని సరైన దిశలో తీసుకెళ్లడంలో రేవంత్ సఫలమయ్యారు. ప్రచారంలో కూడా రేవంత్ సభలకు ప్రజలు పోటెత్తారు. రెండు చోట్ల నుండి పోటీ చేసినా తను ఒక్కడే రాష్ట్రవ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చేసి 50కిపైగా సభలను నిర్వహించారు. ఓ రకంగా పార్టీకి ఏకైక స్టార్ క్యాంపెయినర్‌గా రేవంత్ నిలిచారు.

### ప్రభుత్వ వ్యతిరేకతను చీలనీయని కాంగ్రెస్..

ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా కాంగ్రెస్ చాలా జాగ్రత్త తీసుకొంది. దాదాపు 50కి పైగా పౌర సంఘాలను తెలంగాణ విద్యావంతుల వేదిక మీదకు కిందకు తీసుకొచ్చి, ప్రజల్లో గుర్తింపు ఉన్న కోదండరామ్ వంటి వారి చేత అధికార పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేయించారు. కేసీఆర్ పట్ల మైనారిటీల్లో అనుమానాలు రేకెత్తించటంలో సఫలమయ్యారు. దీనికి తోడు సీపీఐ కాంగ్రెసుతో జత కట్టడం కొంతమేరకు ఉపయోగపడింది.

### దీటుగా ప్రచారం..

రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా తెలంగాణాలో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో సానుకూలత ఉందన్న విషయాన్ని పార్టీ అధినాయకత్వం గ్రహించింది. దీంతో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌కు పార్టీ కీలక నేతలైన సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంక, ఖర్గేలు బలమైన మద్దతుదార్లుగా నిలిచారు. వారే స్వయంగా రంగంలోకి దిగి పార్టీ తరఫున హోరాహోరీగా ప్రచారం చేశారు.

తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని రూఢీ చేసుకొన్న వెంటనే కాంగ్రెస్ ప్రచారంలో గేరు మార్చింది. భారాసకు దీటుగా ప్రత్యేకమైన పాటలను, ప్రచార గీతాలను తీసుకొచ్చింది. సోషల్ మీడియాలో వీటిని విపరీతంగా ప్రచారం చేసింది. అధికార భారాసపై వీడియోలు, మీమ్స్, పోస్టర్లతో భారీ ఎత్తున ప్రచారం చేశారు. కాంగ్రెస్ తరఫున దాదాపు 200 మంది సభ్యుల బృందం ట్విటర్లో 24 గంటలూ ప్రచారం నిర్వహించారు. కారు పోవాలి.. హస్తం రావాలి.. మార్పు కావాలి.. వంటి స్లోగన్లు, భారాసపై పేరడీ సాంగ్స్‌ను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ వ్యూహాలన్నీ ఫలించి తెలంగాణ 'హస్త'గతమైంది.

లోక్‌సభ సభ్యుడైన 54 ఏళ్ల రేవంత్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రెండున్నరేళ్లలోనే పార్టీని అధికారం వైపు నడిపించి తనపై పార్టీ అధిష్టానం పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నారు.

## ఆనవాయితీకి అడ్డుకట్ట వేసిన పోచారం

బాన్సువాడ: నిజామబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం నుంచి భారాస అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి విజయం సాధించారు. ప్రస్తుతం స్పీకర్‌గా ఉన్న ఆయన బాన్సువాడ నుంచి గెలుపొంది గత ఆనవాయితీకి అడ్డుకట్ట వేశారు. గతంలో స్పీకర్‌గా పనిచేసిన వారు.. తదుపరి ఎన్నికల్లో గెలుపొందిన సందర్భాలు లేవు. తాజాగా పోచారం గెలుపొంది.. ఆ ఆన వాయితీకి అడ్డుకట్ట వేశారు. గతంలో స్పీకర్‌గా పనిచేసిన మధు సూదనాచారి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నాదెండ్ల మనోహర్, కిరణ్ కుమార్‌రెడ్డి, సురేష్రెడ్డి, ప్రతిభా భారతి తదితరులు ఓటమి చవి చూశారు. దీంతో 2018లో భారాస అధికారంలోకి వచ్చినప్పుడు తెలంగాణ శాసనసభ స్పీకర్ పదవి చేపట్టేందుకు ఎవరూ ఆసక్తి చూపలేదు. దీంతో పోచారం శ్రీనివాసరెడ్డిని ఒప్పించి సభాపతిగా కేసీఆర్ నియమించారు. ప్రస్తుతం పోచారం గెలుపుతో పాత ఆనవాయితీకి అడ్డుకట్ట వేసినట్లయింది.

## కామారెడ్డిలో బీజేపీ గెలుపు..

- కేసీఆర్, రేవంత్ రెడ్డిల ఓటమి
- 4,273 ఓట్ల మెజార్టీతో కాటిపల్లి రమణారెడ్డి గెలుపు

కామారెడ్డి నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఘన విజయం సాధించారు. ఇక్కడి నుంచి పోటీ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఓటమిని చవి చూశారు. మొదటి పదమూడు రౌండ్లు రేవంత్ రెడ్డి ముందంజలో ఉన్నారు. 14వ రౌండు నుంచి కాటిపల్లి వెంకటరమణా రెడ్డి ముందుకు వచ్చారు. అన్ని రౌండ్లు పూర్తయ్యేసరికి కాటిపల్లి వెంకటరమణారెడ్డి తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి కేసీఆర్‌పై 4,273 ఓట్ల మెజార్టీతో గెలిచారు. చివరి రౌండ్లలో రేవంత్ రెడ్డి మూడోస్థానానికి పడిపోయారు.

### బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లి గెలిచిన నేతలు

నకిరేకల్ - వేముల వీరేశం..
కొల్లాపూర్-జూపల్లి కృష్ణారావు..
కల్వకుర్తి -కసిరెడ్డి నారాయణ రెడ్డి..
తుంగతుర్తి- మందుల సామేల్..
ఖమ్మం.. తుమ్మల నాగేశ్వరరావు..
పాలేరు- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..
పినపాక - పాయం వేంకటేశ్వర్లు..
ఇల్లందు- కోరం కనకయ్య...

### ఛత్తీస్‌గఢ్

| పార్టీ | ఆధిక్యం | గెలుపు |
|---|---|---|
| బీజేపీ | 0 | 54 |
| కాంగ్రెస్ | 0 | 35 |
| ఇతరులు | 0 | 1 |

### మధ్యప్రదేశ్

| పార్టీ | ఆధిక్యం | గెలుపు |
|---|---|---|
| బీజేపీ | 0 | 163 |
| కాంగ్రెస్ | 0 | 66 |
| ఇతరులు | 0 | 1 |

### రాజస్థాన్

| పార్టీ | ఆధిక్యం | గెలుపు |
|---|---|---|
| బీజేపీ | 0 | 115 |
| కాంగ్రెస్ | 0 | 70 |
| ఇతరులు | 0 | 14 |

# తండ్రీ కొడుకులకు ప్రజలే గుణపాఠం చెప్పారు

**- డీకే శివకుమార్**

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టడంపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ కట్టబెట్టడం ద్వారా ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు, బీఆర్ఎస్ నేత కేటీ రామారావుకు తగిన జవాబు చెప్పారని అన్నారు. కాంగ్రెస్‌కు విజయం చేకూర్చిన తెలంగాణ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



తెలంగాణ ప్రజలు మాపై నమ్మకం ఉంచారు. మార్పును కోరుకున్నారు. ప్రగతి, అభివృద్ధి దిశగా మార్పును ఆకాంక్షించారని డీకే చెప్పారు. యువ రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎవరు కాబోతున్నారని అడిగిన ప్రశ్నకు, రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడుగా ఉన్నారని, ఆయన టీమ్ లీడర్ అని, సీఎం ఎవరనేది పార్టీ నిర్ణయిస్తుందని చెప్పారు. సమష్టి నాయకత్వంతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పోరాటం చేసిందని, కేసీఆర్, కేటీఆర్‌ల గురించి తాను వ్యాఖ్యానించనని అన్నారు. తెలంగాణ ప్రజలు వారికి సమాధానం ఇచ్చారని చెప్పారు.



## రేవంత్ రెడ్డిని కలిసిన డీజీపీ

- **బొకే ఇచ్చి అభినందనలు తెలిపిన అంజనీకుమార్ యాదవ్**
- **పీసీసీ చీఫ్ ఇంటి వద్ద భద్రత పెంచిన పోలీసులు**

తెలంగాణ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయం సాధించటంతో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఇంటికి పోలీసు ఉన్నతాధికారులు క్యూ కట్టా రు. తెలంగాణ డీజీపీ అంజనీ కుమార్ యాదవ్, తన సహెూద్యోగులతో కలిసి రేవంత్ రెడ్డి ఇంటికి చేరుకున్నారు. బొకే ఇచ్చి రేవంత్ కు అభినందనలు తెలిపారు. రేవంత్‌ను కలిసిన వారిలో సీఐడీ చీఫ్ మహేశ్ భగవత్ కూడా ఉన్నారు.

**తెలంగాణ డీజీపీ అంజనీకుమార్ ను సస్పెండ్ చేసిన ఈసీ**

తెలంగాణ డీజీపీ అంజనీకుమార్‌ను ఎన్నికల సంఘం సస్పెండ్ చేసింది. అంజనీ కుమార్ ఎన్నికల ఫలితాలు పూర్తిగా వెల్లడి కాకముందే డీజీపీ హెూదాలో రేవంత్ రెడ్డిని కలవడాన్ని ఈసీ తీవ్రంగా పరిగణించినట్టు తెలుస్తోంది. ఇది ఎన్నికల కోడ్ ఉల్లంఘించ డమేనని ఈసీ భావించినట్టు సమాచారం. కాగా, ఈ ఉదయం కౌంటింగ్ ప్రారంభమైన కొన్ని గంటలకే కాంగ్రెస్ హవా స్పష్టమైంది. ఈ క్రమంలో, డీజీపీ అంజనీకుమార్, మరికొందరు ఐపీఎస్ అధికారులు రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లారు. రేవంత్‌కు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం కేసీఆర్ రాజీనామా.. గవర్నర్‌కు అందజేత

హైదరాబాద్: ముఖ్యమంత్రి కేసీఆర్ తన పదవికి రాజీనామా చేశారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసైను కలిసి రాజీనామా లేఖను సమర్పించారు. కేవలం రెండు వాహనాల్లోనే రాజ్‌భవన్‌కు చేరుకుని కేసీఆర్ రిజైన్ లెటర్‌ను అందించారు. తాజాగా వెలువడిన తెలంగాణ ఎన్నికల ఫలితాల్లో బీఆర్ఎస్ ఓటమి పాలైయింది. రాష్ట్ర ప్రజలు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు చెప్పినట్లుగానే హస్తం పార్టీకి జనాలు విజయాన్ని అందించారు. ఇక రెండు చోట్ల పోటీ చేసిన కేసీఆర్.. ఒక చోట గెలిచి.. రెండో చోట ఓటమిని చవిచూశారు. గజ్వేల్‌లో గెలుపొందగా.. కామారెడ్డిలో పరాజయం పాలయ్యారు. మొత్తానికి తాజా ఫలితాలతో కారు బోల్తా పడింది. ఊహించని ఫలితాలతో గులాబీ శ్రేణులు నిరాశలో మునిగిపోయారు.



## ఫిరాయింపుదారులకు ఓటమి

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు విలక్షణ తీర్పు ఇచ్చారు. గతంలో పలువురు అభ్యర్థులు ఇతర పార్టీల నుంచి అధికార పార్టీలో చేరినా.. ఈసారి ఎన్నికల్లో వారికి ప్రజలు అధికారమివ్వలేదు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారామని నేతలు చెప్పినా ప్రజలు విశ్వసించలేదు. వారిని ఈ ఎన్నికల్లో ఓడించారు.

2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెంలో వనమా వెంకటేశ్వర్రావు (కాంగ్రెస్), సత్తుపల్లిలో సండ్ర వెంకటవీరయ్య (తెదేపా), పినపాకలో రేగా కాంతారావు (కాంగ్రెస్), ఇల్లెందులో హరిప్రియ నాయక్ (కాంగ్రెస్), నకిరేకల్ లో చిరుమర్తి లింగయ్య (కాంగ్రెస్), భూపాలపల్లిలో గండ్ర వెంకట రమణారెడ్డి (కాంగ్రెస్), అశ్వారావుపేటలో మెచ్చా నాగేశ్వర్ రావు (తెదేపా), పాలేరులో ఉపేందర్ రెడ్డి (కాంగ్రెస్), ఎల్లారెడ్డిలో సురేందర్ (కాంగ్రెస్), కొల్లాపూర్లో హర్షవర్ధన్ రెడ్డి (కాంగ్రెస్), తాండూరులో పైలెట్ రోహిత్ రెడ్డి (కాంగ్రెస్) గెలుపొందారు. ఆ తర్వాత కొద్ది కాలానికే కాంగ్రెసును వీడి.. భారాస తీర్థం పుచ్చుకున్నారు. ఈసారి ఎన్నికల్లో భారాస అభ్యర్థులుగా బరిలో దిగిని వారికి నిరాశే మిగిలింది. వారందరూ ఈ ఎన్నికల్లో ఓటి పాలయ్యారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి 2018లో మహేశ్వరం నుంచి కాంగ్రెస్ తరపున గెలుపొంది.. భారాసలో చేరారు. ఆమె మాత్రం ఈ సారి కూడా విజయం సాధించారు.

## తెలంగాణతో మా బంధం విడదీయరానిది: మోదీ

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి మద్దతు పలికిన ప్రజలకు ప్రధాని నరేంద్రమోదీ ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. 'నా ప్రియమైన తెలంగాణా సోదర సోదరీమణులారా, మీరు బీజేపీకి ఇచ్చిన మద్దతుకు ధన్యవాదాలు. గత కొన్ని సంవత్సరాలుగా మీ మద్దతు పెరుగుతూనే ఉంది... ఈ సరళి రాబోయే కాలంలో కూడా కొనసాగుతోంది. తెలంగాణతో మా బంధం విడదీయరానిది, ప్రజల కోసం మేము పని చేస్తూనే ఉంటాం. ప్రతి బీజేపీ కార్యకర్త చేసిన అపార కృషిని నేను అభినందిస్తున్నాను.' అని ట్వీట్ చేశారు.



## ఉప ఎన్నిక తప్పించిన ఓటర్ల తీర్పు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు విలక్షణ తీర్పును ఇచ్చి గజ్వేల్, కామారెడ్డి, హుజూరాబాద్‌లో ఉప ఎన్నికను తప్పించారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ మూడు నియోజకవర్గాల నుంచి ముగ్గురు ప్రధానపార్టీల నేతలు పోటీకి దిగడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఒక్కొక్కరు రెండు చోట్ల పోటీ పడటంతో ఓటర్ల తీర్పు ఎలా ఉంటుందోనని అంతా ఎదురు చూశారు. ఒక వ్యక్తి రెండు చోట్ల పోటీ చేసేందుకు వీలుం టుంది. ఒక వేళ గెలిస్తే ఆ రెండు చోట్లా ఎమ్మె ల్యేగా కొనసాగడం కుదరదు. ఏదో ఒక స్థానా నికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. అందుకే ఓటర్లు తమ బుర్రకు పదును చెప్పి మరీ ఓటే శారని, ఎక్కడా ఉప ఎన్నిక రాకుండా జాగ్రత్త పడ్డారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

గజ్వేల్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న సీఎం కేసీఆర్ ఈసారి రెండు చోట్ల పోటీ చేశారు. ఆయన గజ్వేల్‌తో పాటు కామారెడ్డిని ఎంచుకున్నారు. కేసీఆర్‌కు ఎంతో కాలంగా గజ్వేల్ కంచుకోటగా ఉంది. మరో వైపు రేవంత్‌రెడ్డి సైతం కామారెడ్డిలో నామినేషన్ వేశారు. ఇద్దరూ స్థానికేతరులు కావడంతో ఓటర్లు భాజపా అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణారెడ్డి వైపు మొగ్గు చూపారు. కేసీఆర్ గజ్వేల్లో మాత్రమే గెలిచారు.

ఈ ఎన్నికల్లో మరోసారి కొడంగల్ నుంచి బరిలోకి దిగిన రేవంత్.. కాంగ్రెస్ అధిష్టానం సూచనతో కామారెడ్డి నుంచి కూడా నామినేషన్ వేశారు. కేసీఆర్ కు పోటీగా రేవంత్ బరిలో నిల్చోవడంతో ఈ నియోజకవర్గంలో రాజకీయం రసకందాయంలో పడింది. కానీ, రేవంతుకు తన సొంత నియోజకవర్గం కొడంగల్ లో విజయాన్ని అందించిన ఓటర్లు కామారెడ్డిలో మాత్రం ఓడించారు.

ఈటల రాజేందర్‌ను భాజపా రెండు చోట్ల పోటీ చేయించింది. ఆయన తన సొంత నియోజకవర్గం హుజూరాబాద్ తోపాటు గజ్వేల్‌లోనూ నామినేషన్ వేశారు. ఒకవేళ ఆయన రెండు చోట్ల గెలిస్తే ఏ స్థానాన్ని వదులుకుంటారో తెలియని అయోమయం వారిలో నెలకొంది. ఈటల స్థానికంగా అందుబాటులో ఉండకపోవచ్చనే అభిప్రాయంతో ఈసారి భారాస అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డిని గెలిపించారు.

## కాంగ్రెస్‌కు అభినందనలు: కవిత

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు జై కొట్టారు. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో గెలవడంపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శుభాకాంక్షలు తెలిపారు. కవిత ఏమన్నారంటే.. ఈ ఎన్నికల్లో కష్టపడిన కుటుంబ సభ్యుల కృషికి ధన్యవాదాలు. మీరు చేసిన పోరాటానికి సోషల్ మీడియా యోధులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు.అధికారం ఉన్నా, లేకున్నా తెలంగాణ ప్రజల సేవకులమే. మనమందరం మన మాతృభూమి కోసం మనస్ఫూర్తిగా కృషి చేద్దాం అని కవిత తెలిపారు. గెలిచిన ఎమ్మెల్యేలందరికీ, కాంగ్రెస్ పార్టీకి అభినందనలు.దేవుడు తెలంగాణను ఆశీర్వదిస్తాడు" అని కవిత పేర్కొన్నారు.



## ప్రతిపక్ష పార్టీగా సమర్ధంగా వ్యవహరిస్తాం: కేటీఆర్

ప్రతిపక్ష పార్టీగా ప్రజలు ఇచ్చిన బాధ్యతను సమర్ధంగా నిర్వహిస్తామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా తీర్పును శిరసావహిస్తూ కేసీఆర్ సీఎం పదవికి రాజీనామా చేసినట్టు చెప్పారు.

పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసినప్పటికీ ఆశించిన ఫలితం రాలేదు. 119 స్థానాలకు గాను ప్రజలు 39 స్థానాలు ఇచ్చి, ప్రతిపక్ష పాత్ర పోషించమని ఆదేశించారు. ప్రజలు ఇచ్చిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తాం. ప్రభుత్వాన్ని అప్పగించినప్పుడు ఎంత విశ్వాసంగా, విశ్వసనీయతతో సేవలందించామో అదే విదంగా పనిచేస్తాం. ఎదురు దెబ్బను ఒక గుణపాఠంగా తీసుకొని.. పాఠాలు నేర్చుకుంటాం. ఈ 23 ఏళ్లలో ఎన్నో ఎదురు. దెబ్బలు తగిలాయి. ఎన్నో సందర్భాల్లో ఎత్తులు.. పల్లాలు చూశాం. అనుకున్న లక్ష్యం తెలంగాణ సాధించాం. ప్రజల దయతో రెండు పర్యాయాలు అధికారం చేపట్టాం. చేసిన అభివృద్ధి పట్ల సంతృప్తి ఉంది.



ఈరోజు ఫలితాలు కొంత నిరాశపర్చినా.. బాధలేదు. రాజకీయాల్లో ఇవన్నీ సహజం. నాయకులు, కార్యకర్తల కృషి, పోరాట ఫలితంగానే భారాసకు 39 సీట్లు వచ్చాయి. ప్రతిపక్ష పాత్రలో కూడా అలవోకగా ఇమిడిపోతాం. వందశాతం ప్రజల పక్షాన, ప్రజల గొంతుకగా పనిచేస్తాం. మా పార్టీ శ్రేణులతో పాటు అడుగడుగునా అండగా నిలబడిన, సహకరించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు హృదయపూర్వక ధన్యవాదాలు. రాజకీయాల్లో స్థితప్రజ్ఞత చాలా అవసరం. గెలుపు అయినా, ఓటమి అయినా ఓకేరకంగా తీసుకోవాలని కేసీఆర్ మాకు నేర్పించారు. గతంలో కంటే రెట్టింపు కష్టపడతాం.. కార్యకర్తలు ఎవరూ నిరాశచెందొద్దు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశమిచ్చారు. వారికి కూడా మా అభినందనలు. ప్రజల ఆకాంక్షలకనుగుణంగా ప్రభుత్వాన్ని నడపాలని కోరుకుంటున్నా. ప్రతిపక్ష పార్టీగా మేం నిర్మాణాత్మక పాత్ర పోషిస్తాం. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దు" అని కేటీఆర్ తెలిపారు.